తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
30 మార్చి 2025
పేజీలు : 10






# జోరుగా.. ఇసుక దందా

**నెంబర్ ప్లేట్స్ లేని ట్రాక్టర్స్‌లతో యథేచ్ఛగా ఖిల్లాలో ఇసుక తరలింపు ◆ పట్టించుకొని సంబంధిత అధికారులు**



**ఖిల్లా ఘనపురం, 29 మార్చి, (జనం సాక్షి) :** ఖిల్లా ఘనపురం మండలంలో ఇసుక మాపియా నెంబర్ ప్లేట్స్ లేని ట్రాక్టర్స్‌లతో యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. వివిధ గ్రామాలకు చెందిన ట్రాక్టర్లు ముదు వేల నుండి నాలుగు వేల వరకు ఇసుకను అమ్ముకుంటున్నారు. ప్రశ్నించే వారు లేక గత ఇరవై రోజుల నుండి కొందరు నేనే రాజు నేనే మంత్రి అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. సిసి రోడ్లు, డ్రైనేజి అనుమతులు పేరిట నెంబర్ లేని ట్రాక్టర్ల ద్వారా ఇసుకను మాయం చేస్తున్నారు. ఈ ట్రాక్టర్స్ నిత్యం రోడ్లపై నడుస్తున్నాయి. ఏమైనా ప్రమాదాలు జరిగితే ఎవరి బాధ్యత అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వ్యవసాయ ట్రాక్టర్లకు *మిగతా 11లో..*

**నెంబర్ ప్లేట్స్ లేని ట్రాక్టర్లపై విచారణ విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటా**

**- జిల్లా రవాణా శాఖ అధికారి**

నెంబర్ ప్లేట్స్ లేని ట్రాక్టర్లు ఇసుక తరలింపుపై జిల్లా రవాణా శాఖ అధికారి మానసను జనం సాక్షి వివరణ కొరగా ఆమె స్పందించారు. ఘనపురంలో నెంబర్ ప్లేట్స్ లేని ట్రాక్టర్లపై విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. నెంబర్లు లేని వాహనాలు నడపడం చట్ట విరుద్ధం అని వాటిని గుర్తించి చర్యలు తీసుకుంటామని అన్నారు.

# విశ్రాంత జీవితాన్ని అనందంగా గడపాలి



**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి క్రైమ్ మార్చి 29 జనంసాక్షి**
ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ పదవీ విరమణ తప్పనిసరి అని, అనంతరం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబ సభ్యులతో అనందంగా గడపాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఏ ఎస్సై. చంద్రశేఖర్ గౌడ్ కుటుంబ సమేతంగా జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ భవనంలో పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా కుటుంబ సభ్యుల సమక్షంలో చంద్రశేఖర్ గౌడ్ దంపతులకు జిల్లా ఎస్పీ పూలమాల శాలువాతో, సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించారు. ఎలాంటి రీమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కుటుంబానికి దూరంగా ఉంటూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు ప్రజలకు సేవలు అందించడం ఎంతో గర్వకారణమని అన్నారు. పోలీసు వ్యవస్థకు చేసిన సేవలు మరువలేనివని, వనపర్తి జిల్లా ప్రశాంత వాతావరణంలో ఉండడాని,తనవంతు పాత్ర పోషించినందుకు అభినందనలు తెలియజేశారు. మీ అనుభవం సేవలు భవిష్యత్తు తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని తెలియజేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో తనవంతు పాత్రను పోషించడం జరిగిందని, తన సర్వీసు మొత్తాన్ని ఎలాంటి రిమార్కులు లేకుండా పూర్తి చేసినందుకుగాను ప్రభుత్వం గుర్తించి సేవ, ఉత్తమ సేవా పథకాలతో గౌరవించిందని, ఏఎస్సై, చంద్రశేఖర్ గౌడ్‌ని చివరగా జిల్లా ఎస్పీ ,సిబ్బంది కరతాల ధ్వనులతో అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ అదనపు ఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, కార్యాలయం ఏ ఓ, సునందన, వనపర్తి సీఐ, కృష్ణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, వనపర్తి రూరల్ ఎస్సై, జలంధర్ రెడ్డి, కుటుంబ సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 29(జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల మెయిన్ రోడ్ లో స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేసిన అనంతరం నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి కొప్పుల రమేష్ మాట్లాడుతూ 1982 వ సంవత్సరంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాల కొరకు కర్షకుల కొరకు కార్మికుల కొరకు పేద ప్రజల కొరకు తెలుగు ప్రజల కొరకు పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహిళలకు సమాన హక్కులతో పాటు ప్రజలలో చైతన్యవంతం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. ఎంతోమంది రాజకీయ చైతన్యంతో ప్రజా ప్రతినిధులుగా ఎమ్మెల్యే ఎంపీలుగా కలిసి పని చేసే అవకాశం తెలుగుదేశం పార్టీ ద్వారానే లభించిందని అన్నారు. ప్రజలు తెలుగు దేశం పార్టీని తెలంగాణలో ఆదరిస్తున్నారని రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# పది పరీక్ష కేంద్రాల్లో డిఇఒ తనిఖీలు



**బిజినపల్లి మార్చి 29 (జనం సాక్షి)**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలు, ఆల్ సెంట్ హైస్కూల్, పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగు తున్న బయోసైన్స్ పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి రూమ్ కు వెళ్లి ఆయన పరిశీలించారు. మాస్ కాపీ జరగకుండా జాగ్రతలు తీసు కోవాలని సంబంధిత అధికారులకు సూచి ంచారు. విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర సౌకర్యాలు, నిరంతరం విద్యుత్ సరఫరాలో ఎలాంటి అసౌకర్యాలు కలగ కుండా అన్ని ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతి ఒక్కరిని తనిఖీ చేసిన తర్వాత లోపలికి పంపాలని, *మిగతా 11లో..*

# కౌడిపల్లిలో ఇఫ్తార్ విందు



**హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**కౌడిపల్లి, మార్చి 29 (జనంసాక్షి) :** మెదక్ జిల్లా కౌడిపల్లిలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని శనివారం శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి,ని ముస్లిం సోదరులు ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు కఠిన ఉపవాసంతో దీక్ష చేసి రంజాన్ పండుగని ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారని అన్నారు. సంవత్సరంలో ఒకసారి వచ్చే రంజాన్ పర్వదినం ప్రత్యేకత గురించి ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో వివరించి ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ... రంజాన్ పండుగ ప్రత్యేకత గురించి మాట్లాడారు. ఇఫ్తార్ విందుకు హాజరైన ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొత్త ఆశల ఉగాది



## సకల శుభాలకు వారధి ఉగాది

- షడ్రుచుల సమ్మేళనం పచ్చడి
- విశ్వావసు నామ సంవత్సరానికి స్వాగతం
- జిల్లాలో నూతన తెలుగు సంవత్సర సందడి

**ఉగాది పండుగ అనగానే ప్రతి ఒక్కరికి గుర్తుకు వచ్చేది పంచాంగ శ్రావణం. పల్లెల్లో సాయంత్రం గుడిలో జరిగే కార్యక్రమానికి అందరూ హాజరై ఈ సంవత్సర కాలంలో తమకు కలగబోయే శుభాల గురించి తెలుసుకుంటారు. జిల్లాలోని అన్ని పట్టణ మండల గ్రామాలలో ప్రతి ఆలయంలో పంచాంగం శ్రవణం ఉంటుంది. ఈ సాంప్రదాయం అనాదిగా కొనసాగుతోంది.** సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 29 (జనంసాక్షి)

### ఉగాది సారాంశాన్ని యువత స్వీకరించాలి

ఉగాది పర్వదినం అనగానే ఉగాది ఇది పచ్చడి అందరికి మదిలో మొదలు అవుతుంది. ఉగాది పర్వదినం లోని సారాంశాన్ని నేటితరం యువత స్వీకరించి జీవితంలో ఆచరించాలని పండితులు చెబుతున్నారు. షడ్రుచుల సమ్మేళనంగా చెప్పబడే ఈ ఈ ఉగాది పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో నూతన శకానికి నాంది పలకాలి. తీపి, పులుపు, కారం, ఉప్పు, వగరు, చేదు అనే వారు రుచులు కలిసిన ఉగాది పచ్చడి ప్రతి ఒక్కరి జీవితాన్ని ఆవిష్కరించే గొప్ప సందేశం. కష్టం, సుఖం ఒక దాని వెనక ఒకటి వచ్చే చక్రం వంటివి. కష్టానికి కృంగిపోతే జీవిత పరమార్థం ఏమిటని ఎవరికి వారు ప్రశ్నించు కోవాలని ఆధ్యాత్మికవేత్తలు చెబుతున్నారు. ఉగాది ఆరంభాన్ని తమ జీవితంలో కష్టాలను తొలగించే నూతన శకంగా స్వీకరించి నేటి తరం ముందుకు సాగాలి. నూతన సంవత్సరాది ప్రతి ఒక్కరి జీవితంలో నూతన జీవన ఆరంభానికి ప్రతీకగా నిలవాలి.

### కొత్త నిర్ణయాలకు ఉగాది మంచిరోజు

మన సాంప్రదాయంలో ఉగాది పండుగకు ఎంతో ప్రాముఖ్యంత ఉంది. అదే రోజున కార్యక్రమాలను ప్రారంభించడం అనేది ఎప్పటి నుంచో ఆచారంగా ఉండేది. ప్రస్తుతం పరిస్థితి మారింది. నేటి యువత కొత్త సంవత్సరం అంటే జనవరి 1 అనే భావనతోనే ఉంటున్నారు. అదే రోజు కొత్త వస్త్రాలు కట్టుకుంటున్నారు. వాస్తవంగా మనం ఏదైనా కొత్త కార్యం చేపట్టాలంటే ఉగాదినే ప్రామాణికంగా తీసుకోవాలి. ఇది నేటి యువతకు తెలియని పరిస్థితి. పెద్దలు ఈ విషయం చెప్పకపోవడంతో చాలామంది యువకులు కొత్త సంవత్సరం అంటే జనవరి ఒకటే అన్న భావనలు ఉన్నారు. ఇప్పటికైనా యువత మన కొత్త శ్రీ విశ్వా వసు నామ ఉగాది సంవత్సరం లో కొత్త ఆశయాలకు శ్రీకారం చుట్టి, లక్ష్యాలను చేరుకునే విధంగా సాగుతానని ఆశిద్దాం.

### పంచాంగం శ్రావణం

ఉగాది నాటి ప్రధాన ఘట్టం పంచాంగ శ్రావణం దీని వల్ల పుణ్యనదుల్లో స్నానం చేసిన ఫలితం కలుగుతుందని ప్రతీతి. తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణం అనే ఐదు అంశాలకు సంబంధించిన వివరాలను తెలియజేసే పంచాంగాన్ని ఈ రోజున పూజిస్తారు. గ్రామ పురోహితులు ఈ సందర్భంగా పేరులోని మొదటి అక్షరాన్ని అనుసరించి ఆ సంవత్సరంలోని స్థితిగతులు, ఆదాయ వ్యవహారాలు లెక్కించి చెబుతారు. వివిధ పర్వదినాలు, గ్రహణాలు, మొడము, సుముహూర్తం వివరాలతో పాటు వ్యవసాయానికి సంబంధించిన సమాచారాన్ని తెలుపుతారు. దీని ఆధారంగా రామ స్తులు కొత్త సంవత్సరానికి అవసరమైన ప్రణాళిక సిద్ధం చేసుకుంటారు.

### ఆరోగ్యానికి ఔషధం



ఉగాది పర్వదినాన ఇంట్లో షడ్రుచుల పచ్చల చేసుకుంటాం. మామిడి ముక్కలు, బెల్లం, ఉప్పు ,కారం పొడి, చింతపండు, వేపపూలతో చేసిన పచ్చడిని ఉగాది రోజున అందరూ ఆరాధిస్తారు. ఇందులో ఉప్పు, కారం, తీపి, పులుపు ,చేదు, ఒగర అనే షడ్రుచులు ఉండడంతో అవి ఆరోగ్యపరంగా మేలు చేస్తాయి. ద్వేషం, సంతోషం, దుఃఖం వంటి భావోద్వేగాలకు ఇవి సంకేతంగా నిలుస్తాయి. జీవితంలో ఎప్పుడు సంతోషం మాత్రమే ఉండదని, మాధుర్యం మాత్రమే తొణికిసలాడదని, కష్టాలు కలిపి ఉంటాయని దీని అర్థం. దీనికి పొంగి పోక, కుంగి పోక సమదృష్టి లో ఉండాలని సూచిస్తుంది. ఇలా శాస్త్రీయంగా ను పచ్చడికి ప్రత్యేకత ఉంది.

### పంచాంగ శ్రావణం ఉగాది ప్రత్యేకం : అర్చకులు అయ్యప్ప స్వామి

**ఉగాది పర్వదినాన పంచాంగ శ్రవణం ముఖ్యమైనది. తిథి వార, నక్షత్ర యోగం వంటి పంచాంగం లో భవిష్యత్తు ఎలా ఉంటుందో తెలుసుకోవాలన్న ఉత్సాహం చాలా మందులు ఉంటుంది. దానికి రుపం కల్పిస్తూ ఉగాది నాడు పంచాంగ శ్రవణం ఉంటుంది. ఈ పంచాంగం ఎటువంటి పరిస్థితుల్లోనైనా ఎదుర్కోవడానికి మానసిక బలం చేకూరుతుంది. శ్రీ విశ్వా వసు సంవత్సరం ఉగాది గతం కన్నా అందరికీ శుభాలు కలిగిస్తుందనడంలో సందేహం లేదు.**



### శ్రీ విశ్వా వసు సంవత్సరానికి స్వాగతం

ఆనందాల పండుగా ఉగాది. భాష సంస్కృతి ప్రతిబింబంగా నిలిచే వేడుక. పంచాంగ శ్రవణం తో భక్తి భావం పెంపొందింది. జీవితం షడ్రుచుల సంగమం అని తెలిపే పర్వదినం ఉగాది. ఈ పండుగా అన్నదాతల మోములో నవ్వుల సిరులు పండించాలని మహిళల బతుకుల్లో విజయ ఢంకా మోగించాలని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించిన చేరేందుకు బాసటగా నిలవాలని కోరుకుంటూ విశ్వా వసు నామ సంవత్సరానికి స్వాగతం పలుకుదాం.

### విశ్వమంతయు శాంతి యుతమే

#### ప్రముఖ వేద పండితులు, శ్రీ సిద్ధి వినాయక ప్రధాన అర్చకులు జోషి మోహన్ రావు



**ఏడాది ఉగాది విశ్వావసు నూతన సంవత్సరంలో సూర్య భగవానుడే రాజు, సైనాధిపతిగా కొలువు దీరారు. చంద్ర భగవానుడు మంత్రిగా సేవలందించనున్నాడు. విశ్వావసు నూతన సంవత్సరములో విశ్వ మంతయు శాంతి మార్గం నెలకొనె ఆస్కారం అధికంగా ఉంది. పంచ పాలకులైన సూర్యుడు రాజు, సేనాధిపతిగా. చంద్రుడు మంత్రిగా, గురుడు వ్యవసాయాధిపతిగా, కుజుడు న్యాయాధిపతిగా, యముడు పశు పాలకుడిగా పాలన కొనసాగనుంది. ఈ ఏడాది బ్రాహ్మణ కుటుంబంలో వర్షాలు ఉండటంతో సాధారణ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి. ప్రకృతి వైపరీత్యాలు, తుఫాన్లు, విద్య, ఆరోగ్యం, ఆర్థిక వ్యవస్థలు కొంతమేరకు గందరగోళం అవనున్నాయి.**

# సర్టిఫికెట్ల జారీలో జాప్యం గడువు పొడిగించాలి : సిపిఐ

**వనపర్తి టౌన్, మార్చి 29 (జనంసాక్షి) :** యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఎమ్మార్వో ఆఫీసుల్లో ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్ల జారీలో జాప్యం, పండగ సెలవుల కారణంగా గడువును పొడిగించాలని సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్ కోరారు. శనివారం సిపిఐ ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యువత స్వయం ఉపాధికి యువ వికాస పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టడం హర్షనియమన్నారు. అయితే దరఖాస్తుకు చివరి గడువు ఏప్రిల్ 5వ తేదీ పెట్టారన్నారు. యువ వికాస పథకానికి దరఖాస్తు చేసే అభ్యర్థులు, రేషన్ కార్డ్ లేదా ఆదాయం సర్టిఫికెట్ జత చేయాలని ప్రభుత్వం నిబంధన పెట్టిందన్నారు. కొత్త రేషన్ కార్డులను ఇవ్వని కారణంగా చాలామంది అభ్యర్థులకు రేషన్ కార్డులు లేవన్నారు. ఆదాయం సర్టిఫికెట్ ఎమ్మార్వో ఆఫీస్ నుంచి తీసుకోవాలని, సాంకేతిక కారణం వల్ల వనపర్తి ఎమ్మార్వో ఆఫీస్ లలో



ప్రభుత్వ సైట్ పనిచేయక సకాలంలో సర్టిఫికెట్లు ఇవ్వటం లేదన్నారు. వనపర్తి ఎమ్మార్వో ఆఫీస్ లో గత మూడు రోజులుగా సైట్ పనిచేయక వెయ్యి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయన్నారు. తాసిల్దార్ ను సంప్రదిస్తే రాష్ట్రవ్యాప్తంగా సైట్ సమస్య ఉందని చెబుతున్నారన్నారు. ఇన్కమ్ క్యాస్ట్ సర్టిఫికెట్ల జారీలో ఆలస్యం జరుగుతోందన్నారు. అంతేగాక మార్చి 30న ఉగాది పండుగ, మార్చి 31న రంజాన్ పండుగ ఆఫీసులకు సెలవులు అన్నారు. ఈ కారణం వల్ల ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్లు గడువులోగా తీసుకునే పరిస్థితి కనిపించక నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు. అందువల్ల దరఖాస్తు గడువును ఏప్రిల్ 15 వరకు పొడిగించాలన్నారు. దరఖాస్తు చేసుకునే ఆసక్తి ఉన్న అందరికీ అవకాశం కల్పించాలన్నారు. అంతేగాక యువ వికాస పథకంలో కొన్ని వ్యాపారాలను చేర్చ లేదన్నారు. కుండల తయారీ, తట్టలు పొరకల తయారీ తదితర వ్యాపారాలు వికాస పథకం స్కీం లో పెట్టలేదని, పెట్టాలన్నారు. గతంలో కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసిన కొందరికి రుణాలు రాలేదన్నారు. కానీ వారి పేర్లు ఆన్లైన్లో ఉన్నాయని, దరఖాస్తు చేసుకునేందుకు వెళితే ఆన్లైన్ యాక్సెప్ట్ చేయడం లేదని, సమస్య పరిష్కరించాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, గోపాలకృష్ణ, పృథ్వీ నాదం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశి, ప్రసాద్, సిపిఐ సీనియర్ సీనియర్ నేత చిన్న కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో ఉగాది వేడుకలు



**కృష్ణ, మార్చి 29(జనం సాక్షి):** మండలంలోని ముడుమాల గ్రామం, ప్రాథమిక పాఠశాలలో శ్రీ విశ్వావసు నామ నూతన తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను శనివారమే ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా..విద్యార్థులకు ఉగాది వైభవం, పంచాంగం, పచ్చడి, సంస్కృతి సంప్రదాయాల గురించి వివరించి షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని విద్యార్థులకు వితరణ చేశారు. విద్యార్థులంతా ఉగాది శుభాకాంక్షలు తెలుపుకొని పచ్చడిసే వించారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీ య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠ శాలలో అమలవుతున్న ఏఐ పైలట్ ప్రాజెక్ట్, మధ్యాహ్నం భోజనం, పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సామర్థ్యాలు, రాబోయే విద్యా సంవత్సరంలో చేపట్టే కార్యక్రమాలు, అడ్మిషన్లు తల్లిదండ్రుల భాగస్వామం, ఇప్పటి వరకు నిర్వహించిన పరీక్షలు ఫలితాలు, ఈ విద్యాసంవత్సరం ముగింపు సందర్భంగా చేపట్టే విద్యా కార్యక్రమం తదితర అంశాలపై సంపూర్ణంగా చర్చించి సూచనలు సలహాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ, ఉపాధ్యాయులు భారతి, రవికుమార్,జ్యోతి, పద్మావతమ్మ, వాలంటీర్ నిజగుణ శివయోగి సర్వీస్ పర్సన్స్ సోఫీ, శివమ్మ, మధ్యాహ్న భోజన సిబ్బంది పద్మమ్మ, నర్సమ్మ,చాంద్ బీ,సురేఖ, గ్రామ ప్రజలు, వాకిటి భీమ,శంకర్, యంకప్ప,రామప్ప,అశోక్,రమేష్, నర్సిములు , అంజమ్మ, శ్రీదేవి నాగమ్మ మైనుద్దిన్ నాగప్ప, తదితరులు, పాల్గొన్నారు.

# వెలగొండ 11 కెవి విద్యుత్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు

- ఏఈ భగవంతు నాయక్



**వీపనగండ్ల,మార్చి 29 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్ర పరిధిలోని వెలగొండ 11 కెవి విద్యుత్‌కు అనుమతి లేకుండా ఎవరైనా అంతరాయం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విద్యుత్ ఏఈ భగవంతు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెలగొండ కెవి విద్యుత్ కు గుర్తుతెలియని వ్యక్తులు అంతరాయం కలిగిస్తూ విద్యుత్ వైర్లపైన కడ్డీలు గొలుసులు వేసి విద్యుత్ అధికారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఆ వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏఈ తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా అందరూ సహకరించాలని విద్యుత్ ఏఈ భగవంతు అన్నారు. వెలగొండ 11 కెవి విద్యుత్ కు అంతరాయం కలిగించే వ్యక్తులను ఎవరన్నా రైతులు గుర్తిస్తే 9440813504 గల నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు అని ఏఈ భగవంతుని నాయక్ తెలిపారు.

# జాతీయ ప్రతిభ నంది అవార్డు అందుకున్న పిన్నింటి రత్నం

**కొమురవెల్లి, మార్చి 29, జనం సాక్షి**



మండలంలోని అయినాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కళాకారుడు సాంస్కృతిక సారధి కవి గాయకులు పిన్నింటి రత్నం హైద్రాబాద్ బి,యం, బిర్లా సైన్స్ మ్యూజియం ఆడిటోరియంలో జాతీయ స్థాయి ప్రతిభ నంది అవార్డు పురస్కార ప్రశంసపత్రం సినీనటులు ఆందోలు మాజీ శాసనసభ్యులు బాబుమోహన్ ఆర్గనేజర్ శిరీషరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా సారధి కళాకారుడు పిన్నింటి రత్నం మాట్లాడుతూ మేగా హెల్పింగ్ పౌండేషన్ సంస్థ హైద్రాబాద్ వారు ప్రతి సంవత్సరం వివిధ రంగాలలో విశిష్ట సేవలందిస్తున్న సామాజిక సాంస్కృతిక కవి కళాకారుల ప్రతిభను గుర్తించి అవార్డులకు ఎంపిక చేయగా గత ముప్పై సంవత్సరాల నుండి కళారంగ సేవలకు గుర్తింపుగా, తెలంగాణ ఉద్యమ ధూమ్ ధామ్ గాయకునిగా సామాజిక రుగ్మతలపైన సాంస్కృతిక నేపత్యం, ప్రభుత్వ పథకాల పాటలు ప్రజలను చైతన్య పరచడంతో 2025 సంవత్సరముకు ఈ అవార్డు ఎంపిక చేశారని తెలిపారు. ఈ ప్రతిభ నంది పురస్కారము రావడంపట్ల సిద్ధిపేట జిల్లా సాంస్కృతిక సారధి కళాకారులు సాహితీ వేత్తలు అయినాపూర్ గ్రామ ప్రజలు హర్షంవ్యక్తం చేశారు.

# 1 నుంచి సన్న బియ్యం పంపిణీ హర్షణీయం

- శ్రీరంగపురం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యం గంగాధర్ యాదవ్

**శ్రీరంగాపూర్ మార్చి 29 (జనం సాక్షి )**



ఏప్రిల్ మాసం నుండి తెల్ల రేషన్ కార్డు లబ్దిదారులు అందరికీ సన్నబియ్యం పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల శ్రీరంగాపురం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యం గంగాధర్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల, ఆహార, పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ఆయన ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో మంజూరు కొత్త రేషన్ కార్డు లకు మంజూరుతో 30 లక్షలమందికి లబ్దిచేకూరుతుందని యం గంగాధర్ యాదవ్ పేర్కొన్నారు. రేషన్ షాపుల్లో సన్నబియ్యంతో పాటు ఇతర సరుకులు పంపిణీ చేయనుండటంతో రాష్ట్ర ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

# ఘనంగా సాంప్రదాయ దినోత్సవం

**సాంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు, అధ్యాపకులు - అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 29(జనంసాక్షి):** మండల పరిధిలోని పాలెంలో గల శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల(ఎ)లో శనివారం సాంప్రదాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించుకున్నారు. రోజూ కళాశాలకు ఆధునిక దుస్తుల్లో వచ్చే విద్యార్థిని విద్యార్థులు, మహిళా అధ్యాపకులు మాత్రం సంప్రదాయ దుస్తులు ధరించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా తమ సంస్కృతిని చాటుకున్నారు. విద్యార్థులు, అధ్యాపకులు చీరలు,





లంగావోణీలు, ధోతీలు, పంచెలు, కుర్తా, ప్యాంట్లు వంటి సాంప్రదాయ దుస్తులు ధరించి సందడి చేశారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:**

సాంప్రదాయ దుస్తులు ధరించి విద్యార్థులు మహిళా అధ్యాపకులు బతుకమ్మ ఆటలు, నృత్యాలు,ర్యాంపు వాక్ మరియు ఆటపాటలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు మాట్లాడుతూ కళాశాల జీవితంలో జరుపుకునే దినోత్సవాలు ప్రతి



విద్యార్థికి ఎల్లప్పుడూ చాలా ప్రత్యేకమైన జ్ఞాపకాలు అని వివరించారు. ఈ నాటి ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు తమ సంస్కృతి, సాంప్రదాయాల గురించి అవగాహన కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజ, అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ సుష్మ, డాక్టర్ శివ, డాక్టర్ రాధా కుమారి, డాక్టర్ స్వప్న, డాక్టర్ నాగలింగం, వెంకటేష్, ప్రవళిత,రమ్య, యాదగిరి, మనోజ్ కుమార్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## బుద్ధి కుశలతతో జీవిత లక్ష్యాలను సాధించవచ్చు

**- వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత**

**వనపర్తి క్రైమ్, మార్చి 29 (జనంసాక్షి)**

బుద్ధి కుశలతతో జీవిత లక్ష్యాలను సాధించవచ్చు అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీత అన్నారు. శనివారం వనపర్తి మండల కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు ఉచితంగా అందించిన,ఆత్మరక్షణ విద్య శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో ఉన్న మంచిని గ్రహించి చెడును విస్మరించాలని, తల్లిదండ్రుల పట్ల గురువుల పట్ల పెద్దలపట్ల గౌరవప్రదంగా నడుచుకోవాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి వి రజని మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలను, ఎదుర్కోవడానికి ఆడపిల్లలు మహిళలు ఆత్మరక్షణ విద్య నేర్చుకోవాలని సూచించారు. ఉత్తమ ఆత్మరక్షణ విద్యను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో సఖి లీగల్ కౌన్సిల్ డి కృష్ణయ్య కరాటే మాస్టర్ శేఖర్,శివ, పాఠశాల ఉపాధ్యాయురాలు నూర్జహాన్ పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ



**రేవల్లి, మార్చి 29 (జనంసాక్షి) :**

గోపాల్ పేట్ మండలంలోని డెంగ్యూ పాజిటివ్ బాధితుల ఇండ్లను డాక్టర్. సాయినాథ్ రెడ్డి డిప్యూటి డీఎంహెచ్ఓ డాక్టర్. పరిమళ డీఐఓ, డాక్టర్ కృష్ణకుమారి ఎంఓ శనివారం నాడు సందర్శించి వారి వివరాలు సేకరించి వారికి తగు ఆరోగ్య సూచనలు చేశారు. పరిసరాల పరిశుభ్రత గురించి, నీరు నిల్వకుండ చూసుకోవాలని, ఇంట్లో నీటి కుండలను ఎప్పటికప్పుడు శు భ్రపరచుకోవాలని సూచించారు. జ్వర బాధితులందరికి ఇంటింటికి వెళ్లి రక్తానమూనాలు సేకరించారు. గ్రామ పంచాయతీ సిబ్బందితో పరిసరాలను శు భ్రం చేయించారు. ఈ కార్యక్రమం లో జి. సిద్ధాగౌడ్ సీహెచ్ఓ, నాగమణి హెచ్ఎస్, శ్రీనివాస్ హెచ్ఏ, వెంకటమ్మ ఏఎన్ఎం, ఆశలు వర్కర్లు పాల్గొన్నారు.

## రంజాన్‌కు ముస్తాబైన ఈద్గా



**శివ్వంపేట మార్చి 29 (జనంసాక్షి) :** మండల పరిధిలోని దొంతి గ్రామంలోని బండమీద ఉన్న ఈద్గా రంజాన్ పండుగకు శనివారం ముస్తాబయింది. గత రెండు రోజులుగా ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో ఈద్గా చూటుపక్కల పరిశుభ్రత పనులు చేపట్టి, రంగులు వేశారు. ఈ సందర్భంగా ఈద్గా కమిటీ చైర్మన్ ఎండీ.లాయక్ మాట్లాడుతూ ఈ ఈద్గాకు వంద సంవత్సరాల చరిత్ర ఉన్నదని, ఎన్నో యేండ్ల నుంచి ఈద్గా వద్ద ప్రతి రంజాన్ పండుగకు 5 గ్రామాలు అనగా శబాష్ పల్లి, పాంబండ, గుండ్లపల్లి, దొంతి, మగ్దుంపూర్, గ్రామాల ప్రజలు ఈద్గా వద్దకు వచ్చి సామూహిక ప్రార్థనలు చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ప్రార్థనల తర్వాత ఆ ప్రదేశం నుంచి వెళ్లేటప్పుడు కులమతాలకు అతీతంగా అందరినీ కలిసి అలయ్ బలయ్ చేసుకుంటూ వారి యొక్క యోగక్షేమాలు ఒకరినొకరు తెలుసుకుంటూ గ్రామాలకు వెళ్లడం జరుగుతుందన్నారు. రంజాన్ కు ముందుగా అక్కడ టెంట్, షామియానాలు, నీళ్ల సదుపాయం కమిటీ తరుపున కల్పించడం జరుగుతుందన్నారు.

# రాజ్యాధికారం దిశగా బీసీలు

**- 9న మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహ ఆవిష్కరణకు ఆహ్వానం**
**- పిఏసిఎస్ చైర్మన్ నాయినోళ్ల బాల్ రాజు గౌడ్**



**బిజినేపల్లి మార్చ్ 29 (జనం సాక్షి) :** బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం సాధించే దిశగా బీసీలు అడుగులు వేస్తున్నారని బీసీ నాయకుడు, పీఏసీఎస్ చైర్మన్ నాయినోళ్ల బాల్ రాజు గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ కులాల్లో సామాజిక చైతన్యం మొదలైందని, రాబోయ్యే రోజుల్లో అట్టడుగు వర్గాలతో కలిసి దేశం అంతటా పాలకులుగా మనల్ని మనమే పరిపాలించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. 175 సంవత్సరాల క్రితమే సమాజంలో అగ్రవర్ణాల అనిచివేతకు గురై సామాజిక వికాసం పొందని కులాల్లో చైతన్య జ్వాలలు రగిలించిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అట్టడుగు వర్గాలు, మహిళలు విద్య అభ్యసం చేస్తేనే సామాజిక మార్పు వస్తుందని బలంగా నమ్మిన పూలే తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పి దేశంలో మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా చేసి బాలిక విద్యను ప్రోత్సహించి పురుషాధిపత్యాన్ని వ్యతిరేకించిన గొప్ప సామ్యావాది అన్నారు. థామస్ పైన్ అరే ఇంగ్లీష్ కవి రాసిన "రైట్స్ ఆఫ్ మ్యాన్" అనే పుస్తకాని చదివి సామాజిక న్యాయం పట్ల తీవ్రమైన భావాన్ని పెంపొందించుకున్నాడు. అలాగే 1873లో సత్యశోధక్ సమాజ్ స్థాపించి మహిళలు, శూద్రులు, దళితులు వంటి అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం పోరాటం చేశాడని తెలిపాడు. పూలే రాసిన "గులాంగిరి" అనే పుస్తకంలో అప్పటి సామాజిక పరిస్థితులను, నిమ్న వర్గాలపై అగ్రవర్ణాల కృత్యాలను కళ్లకు కట్టినట్లు వివరించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితానే త్యాగం చేసిన మహానీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ మహొత్సవాన్ని పండుగలా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 9న నిర్వహించే విగ్రహా ఆవిష్కరణకు మండలంలలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు వేలాదిగా తరలివచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఐక్యతను చాటాలని కోరారు. విగ్రహ ఆవిష్కరణకు అన్ని పార్టీల ప్రముఖులను, ఆయా కుల సంఘాల నాయకులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆయన రాష్ట్ర దళిత సంఘాల నాయకుడు మంగి విజయ్, విగ్రహా ఆవిష్కరణ కమిటి సభ్యులు అంతటి రాజేందర్, సత్యశీల సాగర్, ఇండ్ల శ్రీనివాసులు, ఆల్వాల భగవంత్ గౌడ్, మల్లేష్ గౌడ్, అనిల్ గౌడ్, పృధ్వీరాజు, కిశోర్, ఆఫ్టల్ తదితరులు ఉన్నారు.

## క్రైస్తవులపై పెరుగుతున్న దాడులు

**- సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్**

**గద్వాల్ రూరల్ మార్చి 29(జనంసాక్షి)**



కులం మతం వేరైనా మనమంతా భారతీయులం – సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ దేశంలో క్రైస్తవులపై దాడులు రోజు రోజుకి పెరిగిపోతున్నాయని క్రైస్తవులను హింసించొద్దని శత్రువులను సైతం ప్రేమించే వారిని చంపడం హింసించడం తగదని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ హితవు పలికారు. శనివారం ఆయన మాట్లాడారు. క్రైస్తవులు మంచి మార్గాన్ని బోధిస్తున్నారని మతాన్ని మార్చడం లేదని క్రైస్తవులపై దాడులు చెయ్యడం ఎంత వరకు సమంజసం ముందుగా మనమంతా భారతీయులం కులం,మతం అంటూ కొట్టుకుచస్తుంటే భావి తరాలకు మనం ఏం నేర్పిస్తునట్లు మనం అందరం కలసి జీవించడం ప్రేమను పంచడం నేర్చుకున్నప్పుడే మన దేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని అన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**రేవల్లి, మార్చి 29 (జనంసాక్షి) :** ఏదుల మండలంలోని చెన్నారం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన 08 లక్షలు సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సెలివిల్ల భాస్కర్ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోడిగంటి రాంచందర్, గుంటి సురేందర్, బందెల శ్రీనివాస్ రెడ్డి, గోపాల ఈశ్వర్, జంగం రాములు, బందెల రవీందర్ రెడ్డి, గొల్ల రాములు, మాసుం టెంకాయలు కొట్టి సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘరెడ్డికి చెన్నారం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# అడుగంటుతున్న భూగర్భ జలాలు

**- ఎండుతున్న పంటలు**
**- ఎండిన వరి పంటను ప్రభుత్వ అధికారికి చూపుతున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొలెమోని దర్గేష్**

**వీపనగండ్ల, మార్చి 30 (జనం సాక్షి)**



వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో అధిక ఎండల దృష్ట్యా అడుగంటి పోతున్న భూ జలాలు ఎండిపోతున్న పంట పొలాలను రైతులు అధికారులకు చూపించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ యాసంగి పంటలు పండించడానికి లక్షల్లో అప్పు చేసామని ఎండిన పంటను అధికారులకు చూపిస్తూ వాపోయారు. చేతికి వచ్చిన పంటలు అధిక ఎండల తీవ్రత వలన సాగునీరు లేక ఎండిపోయాయని బాధపడ్డారు. ప్రభుత్వం మా పరిస్థితులు అర్థం చేసుకొని మమ్మల్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. గ్రామంలో రైతులు యాసంగిలో తమ సొంత వ్యవసాయ బావులు, బోరు బావులు, జూరాల ఎడమ కాలువ నీటిని ఆధారంగా చేసుకుని గుంటి కర్ణాకర్ ఆరు ఎకరాలు, గుంటి బాలరాజు ఒక ఎకరం, గుంటి నరసింహ ఒక ఎకరం, గట్టు సురేష్ నాలుగు ఎకరాలు, గట్టు బేబీ రెండు ఎకరాల్లో వరి సాగు చేశారు. చేతికి అంది వచ్చిన పంట పూర్తిగా ఎండిపోయిందని తెలిపారు.లక్షల్లో పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోయామని బాధిత రైతులు వాపోయారు ప్రకృతి వైపరీత్యంగా భావించి ప్రభుత్వం వెంటనే బాధిత రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని వ్యవసాయ విస్తరణ అధికారికి మొరపెట్టుకున్నారు. ఎండిన పంటలను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొలమోని దర్గేష్ పరిశీలించి ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు వాటర్ బాటిల్స్ వితరణ

**ఖిల్లా ఘనపురం, 29, మార్చి (జనం సాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని మానాజీపేట గ్రామంలోని శనివారం ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో క్లాసుమేట్ క్లబ్ ఖిల్లా ఘనపూర్ ఆధ్వర్యంలో వాటర్ బాటిల్స్‌ను శనివారం పంపిణీ చేశారు. విశ్వనదం మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజు విధిగా వాటర్ బాటిల్ పాఠశాలకు తీసుకురావాలని, నీళ్లు క్రమం తప్పకుండ తాగాలని సూచించారు. అనంతరం మండల విద్యాధికారి జయశంకర్ మాట్లాడుతూ క్లాస్ మేట్ క్లబ్ సేవలు చిరస్మానియం అభిప్రాయపడ్డారు. తదుపరి దాతల సహాయంతో తెచ్చిన దాదాపు 550 వాటర్ బాటిల్స్ లను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లాసుమేట్ క్లబ్ మండల



అధ్యక్షులు ఎం.వీ. విశ్వనాధం , మండల విద్యాధికారి జయశంకర్ ,కోశాధికారి రాఘవేందర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ గౌడ్ ఏ ఎపిసి చైర్మన్ పల్లవి నాగరాజు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలి

- జడ్చర్లకు కొత్తగా మరో 4 విద్యుత్ 33/11 కె.వి సబ్ స్టేషన్ల మంజూరు
- రూ. 14.60 కోట్లతో కొత్త సబ్ స్టేషన్‌ల పనులు
- కొత్త సబ్ స్టేషన్లతో మెరుగుపడనున్న విద్యుత్ సరఫరా
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల, మార్చి 29 (జనం సాక్షి):** జడ్చర్ల నియోజకవర్గానికి కొత్తగా మంజూరైన విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణం సకాలంలో పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశించారు. కొత్తగా 33/11 కె.వి 4 విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు. రూ.14.60 కోట్ల రూపాయల వ్యయంతో కొత్త సబ్ స్టేషన్లను నిర్మించనున్నారని వివరించారు. నియోజకవర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 8 కొత్త సబ్ స్టేషన్లను మంజూరు చేయడం జరిగిందని శనివారం క్యాంపు కార్యాలయం నుండి మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో గుర్తు చేశారు. ఇప్పుడు అదనంగా మరో 4 సబ్ స్టేషన్లను మంజూరు చేశారని తెలిపారు.

జడ్చర్ల మండలంలోని గొల్లపల్లి, ఆలూరు గ్రామాలతో పాటు జడ్చర్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతానికి 1 సబ్ స్టేషన్ మంజూరు అయిందన్నారు.

మిడ్జిల్ మండలంలోని రాణిపేటకు మరో సబ్ స్టేషన్ మంజూరు కావడం జరిగిందని వివరించారు. ఈ సబ్ స్టేషన్లలో గొల్లపల్లి సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ.3.53 కోట్లు, ఆలూరు సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ.3.86 కోట్లు, జడ్చర్ల పట్టణంలో నిర్మించే సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ.3.54 కోట్లు, రాణి పేట సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ.3.67 కోట్లు చొప్పున మొత్తం రూ.14.60 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణంతో విద్యుత్ సరఫరా మరింత మెరుగు పడుతుందని, గతంలో మంజూరు అయిన 8 సబ్ స్టేషన్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ నాలుగు విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలు కూడా సకాలంలో పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**ఖిల్లా ఘనపురం , 29, మర్చి, (జనం సాక్షి ) :** ఖిల్లా ఘనపరం మండల కేంద్రంలోని స్థానిక ప్రయాణికుల ప్రాంగణంలో శనివారం కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకుల రవి నాయక్ ఆధ్వర్యంలో గోరి గోలి బంజారా భాషను రాజ్యాంగా షెడ్యూల్ 8 సవరణ చేసి మా భాషను చేర్చుల ని అసెంబ్లీలో తీర్మానం చేసిన సందర్బంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షిరాభిషేకం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రవి నాయక్ మాట్లాడుతూ దేశంలో బంజారా గోర్ బోలి భాషను దాదాపు 15 కోట్ల మంది మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి తీర్మానం చేసి పంపిన మా గోర్ బోలి భాషను అధికారి భాషాగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వం ని కోరుతున్నామని అన్నారు. జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా దిశా కమిటీ సభ్యులు మూడవత్ రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్, ఆగారం ప్రకాష్, సింగల్ విండో వైస్ చైర్మన్ క్యామ రాజు, ,మాజీ ఎం పిటీసీ విజయ లక్ష్మి, పార్టీ మండల యువత అధ్యక్షులు నవీన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నారాయణ , బెస్త నరేందర్, గంజాయి రమేష్, గోపాల్ నాయక్, దేవుజ నాయక్,రాములు నాయక్, రాజు నాయక్, విక్రం, అంతాయిపల్లి శ్రీనివాస్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**- నర్సాపూర్ ఎస్ఐ లింగం**



**నర్సాపూర్, మార్చి 29 (జనం సాక్షి):** డిజిటల్ మోసాలకు గురి కాకుండా ప్రజలు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, వాట్సాప్లో అపరిచిత వ్యక్తుల వీడియో కాల్స్కు స్పందించొద్దని నర్సాపూర్ ఎస్ఐ లింగం సూచించారు. శనివారం ఎస్ఐ లింగం మాట్లాడుతూ.. ఇటీవల కొందరు వ్యక్తులు వాట్సాప్ ఫోన్లు హ్యాక్ చేస్తున్న ఘటనలు నమోదవుతున్నాయని తెలిపారు. ఫోన్ హ్యాకింగ్ ద్వారా బ్యాంకింగ్ సమాచారం, వ్యక్తిగత డేటా దొంగతనానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. గుర్తు తెలియని వ్యక్తుల వీడియో కాల్స్ అటెండ్ చేయవద్దని, నమ్మకమైన వ్యక్తుల నుంచే కాల్స్ అందుకోవాలని సూచించారు. వాట్సాప్ సెట్టింగ్స్ ప్రైవసీ ఆప్షన్లు సరి చూడాలని, అనుమానాస్పద కాల్స్ వచ్చినట్లయితే వెంటనే బ్లాక్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఫోన్లో అనధికారిక యాప్లు ఇన్స్టాల్ చేయ కూడదని సూచించారు. ఈ తరహా మోసాలకు గురైన వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ లింగం సూచించారు. నేరస్తులను పట్టుకోవడానికి సైబర్ క్రైమ్ పోలీసులు ప్రత్యేక దర్యాప్తు చేపడుతున్నారని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ వ్యక్తిగత సమాచారం సురక్షితంగా ఉంచుకోవాలని ఎస్ఐ లింగం సూచించారు.

## కేతకీలో మంత్రి దామోదర రాజనర్సింహ పూజలు



**ఝరాసంగం, మార్చి 29(జనం సాక్షి):** దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో శనివారం అమావాస్య సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదామంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు. ఆలయంలోని స్వామి వారికి అభిషేక కార్యక్రమాలను చేసి మొక్కలు తీర్చుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హనుమంతు రావు పాటిల్, ఆలయ ఈఓ శివరుద్రప్ప శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా మండల పరిధిలోని బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమంలో శనేశ్వరునికి తైలాభిషేకంతో పాటు నవగ్రహాలకు, పంచావృక్షాలకు పూజలు నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

**ఇంత దుర్వాసన వస్తే ఏమి చేస్తున్నారు?**

కేతకీ ఆలయానికి దర్శించుకున్న మంత్రి దామోదర రాజనర్సింహ ఆలయ పరిసరాలు దుర్వాసనవెదజల్లు తుండడంతో అధికారులు పని తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపించండని స్థానిక నాయకులకు సూచించారు.



## అంబులెన్స్, ట్రాక్టర్ ఢీ

**- ఒకరి పరిస్థితి విషమం**



**కొండాపూర్, మార్చి 29 (జనం సాక్షి)**

వికారాబాద్ నుండి శనివారం సాయంత్రం సంగారెడ్డిలో ఆసుపత్రికి మెరుగైన చికిత్స కొరకు వేగంగా వెళుతున్న ఎన్.ఎస్ అంబులెన్స్ టి.ఎస్ 34 ఎఫ్ 7647 జతీయ రహదారి 65 మల్కాపూర్ చింతల్ సమీపంలో ఉన్న వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ ఎదురుగా ముందున్న ట్రాక్టర్ ను ఢీ కొట్టినట్లు సమాచారం అంబులెన్స్ డ్రైవర్ అజాగ్రత్తగా వల్లనే ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సంఘటన స్థలానికి చేరుకున్న కొండాపూర్ పోలీస్ లు వివరాలు సేకరిస్తున్నారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం సంగారెడ్డి ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.

## సేవలాల్ జగదాంబ ఆలయ కమిటీ గురుపీఠానికి విరాళం

**శివ్వంపేట మార్చి 29 జనంసాక్షి**

గూడూరు గ్రామ శివారులో శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన నిర్మితమవుతున్న సాయిబాబ దత్తాత్రేయుల దేవత మూర్తుల ఆలయాల నిర్మాణానికి శ్రీ సేవాలాల్ జగదాంబ ఆలయ కమిటీ శంకర్ తండా అధ్యక్షులు మాలోత్ బాలు నాయక్, ఉపాధ్యక్షులు జైల్ సింగ్, ప్రధాన కార్యదర్శి దశరథ్, కోశాధికారి బానోత్ విఠల్, సహాధికారి పాతులోత్ రవి తమ వంతు సహాయం అందజేశారు. శనివారం నాడు 5,111 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ సేవాలాల్ జగదాంబ ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పౌర హక్కులపై అవగాహన

**కృష్ణ, మార్చి 29 (జనం సాక్షి):**

మండలం ఆలంపల్లి గ్రామంలో, ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించామని అని పోలీస్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను,అంటరానితనాన్ని,కుల వివక్షను, నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ,ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు ఇతర గ్రామాలలో పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి వెంకటేష్, గిర్దావరి కె. అమర్నాథ్, ఏఎస్ఐ సురేందర్ బాబు, ఎఫ్ పిఎస్ డీలర్ శివరాజ్, గ్రామస్థులు,శివప్ప, మారేప్పా, ఆంజనేయులు, సురేష్, తేజ, దాసరి వెంకటేష్, దాసరి మునప్ప, హన్మంతు, గౌరప్ప , సకీరప్పా, సురేష్, మాల హనుమంతు, బి శంకరప్ప, టి దేవప్ప, చందమ్మ, బైని లింగమ్మ, గడ్డమీది హన్మంతి , పార్వతమ్మ, సాబెమ్మ, కార్యాలయం సిబ్బంది రాఘవేందర్, తదితరులు, పాల్గొన్నారు.





## శనేశ్వర స్వామికి శాస్త్రోక్తంగా అభిషేక పూజలు

**బిజినెపల్లి మార్చి 29 (జనం సాక్షి)**
మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో ఫాల్గుణ మాసం కొత్త అమావాస్య శనివారం నాడు శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠంవిశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూఅమావాస్య నాడు శనేశ్వర స్వామిని పూజించిన ఆరాధించినవిశేష పలితం ఉంటున్నది అన్నారు. అనంతరం గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే సామూహిక రుద్రాభిషేకపూజలు,అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారుభక్తులు జమ్మి చెట్టుకు19 ప్రదక్షణలు వేదమంత్రచరణల మధ్య చేశారు.అమావాస్య శనివారం కావడం తో భక్తులు వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.భక్తులకు అల్పాహారం,నీటివసతి కల్పించారు.తెలుగు సంవత్సరంలో చివరి రోజు కావడం విశేషం అని అన్నారు.గణపతి,నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకర్, పుల్లయ్య,వీర శేఖర్, ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ దరఖాస్తుల గడువు పెంపు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మీడియట ఆపై చదువులు చదువుతున్న అర్హులైన ఎస్సి విద్యార్థులు 2024-25 విద్యా సం.గాను పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ కొరకుఫ్రెష్-మరియురెన్యువల్దరఖాస్తు గడువును మే 31వ తేదివరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్ సంక్షేమ అధికారి కజ్జం ఉమాపతి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైనవారు గడువు లోగా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ తగిన చొరవ తీసుకొని అర్హత గల విద్యార్థులందరూ గడువులోపు దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించా లని ఆయన కోరారు.

## యువత డ్రగ్స్‌కు బానిస కావద్దు

**- పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాములు**



**బిజినేపల్లి మార్చ్ 29 (జనం సాక్షి) :** యువత డ్రగ్స్‌కు బానిస కావద్దని పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాములు అన్నారు. మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనకు సంబంధించిన గోడ పత్రికను శనివారం కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు బానిస కావడం మత్తులో వారు అవాంఛనీయ సంఘటనలకు పాల్పడడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరు యువత తప్పుదారి పట్టడంపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ గురించి వాటిని వాడితే వచ్చే పరిణామాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదక ద్రవాల వాడకం నిషేధానికి కట్టుబడి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాంటీ డ్రగ్స్ కమిటీ కో.ఆర్డినేటర్ శివ దొడ్ల,సభ్యులు డా.నాగరాజు,డా.స్వప్న, వైస్ ప్రిన్సిపల్ డా. పద్మజ, లైబ్రేరియన్ డా. వర్కాల శ్రీనివాస్, అధ్యాపకులు డా.సుష్మ, డా.రాధా కుమారి, డా.నాగలింగం, వెంకటేష్, యాదగిరి, మనోజ్, ప్రవళిత,రమ్య, ప్రకాష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన జర్నలిస్టులు



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 29 (జనంసాక్షి):**
పేద జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ అసెంబ్లీలో మాట్లాడినందుకు గానూ టీయూడబ్ల్యూజే నాగర్ కర్నూల్ నియోజకవర్గ కమిటీ, ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు శనివారం నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ళ రాజేష్ రెడ్డిని కలిసి పూల బొకే అందజేశారు. జర్నలిస్టుల సమస్య అసెంబ్లీలో ప్రస్తావించినందుకు ఎమ్మెల్యేకు జర్నలిస్టుల తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు మంజూరు చేయాలని తాను అసెంబ్లీలో మాట్లాడటమే కాకుండా ఈ విషయంలో సంబంధిత శాఖ మంత్రితో కూడా మాట్లాడానన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల కేటాయింపులో ప్రాధాన్యత కల్పించనున్నట్లు కూడా మంత్రి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే వెల్లడించారు. అదే విధంగా స్థానికంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యుజె (ఐజేయూ) సీనియర్ జర్నలిస్టు పలుస విజయ్ కుమార్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పుట్టపాగ వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి కందికొండ మోహన్, టీయూడబ్ల్యుజె (ఐజేయూ) తాలూకా అధ్యక్షుడు సందు యాదగిరి, ఉపాధ్యక్షుడు రామ్ ప్రకాష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మొహమ్మద్ దర్వేష్, కోశాధికారి అల్లం పల్లి రమేష్, సీనియర్ నాయకులు కొండకింది మాధవరెడ్డి, ప్రదీప్ కుమార్, వినయ్ గౌడ్ ,అవుట వెంకటస్వామి, ప్రసాద్, యూనియన్ సహాయ కార్యదర్శి మస్కూరి బంగారయ్య, కార్యవర్గ సభ్యులు మిద్దె బంగారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను అవమానించిన నేతపై చర్యలు తీసుకోవాలి

**- దళిత సంఘాల జేపీసీ నాయకుడు బత్తుల చంద్రమౌళి**



**హుస్నాబాద్,మార్చి29(జనంసాక్షి)** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్. బిఆర్ అంబేద్కర్ ను అవమానించిన కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్‌ను వెంటనే శిక్షించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో శుక్రవారం రోజున బంజారా లంబాడి వారు నిర్వహించుకున్న కార్యక్రమంలో భాగంగా ప్రముఖ కాంగ్రెస్ నాయకురాలు, మాజీ కౌన్సిలర్ పూల దండ వేసే క్రమంలో చెప్పులతో అంబేద్కర్‌కు పూలదండ వేయడం జరిగిందని దళిత సంఘాల జేఏసీ నాయకుడు బత్తుల చంద్రమౌళి తెలిపారు. మాజీ కౌన్సిలర్ పై పార్టీ పరంగా చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల జేఏసీ తరపున డిమాండ్ చేశారు.

## కళ్యాణ లక్ష్మి చెక్ అందజేత



**బిజినేపల్లి మార్చి 29 (జనం సాక్షి)**
మండల పరిధిలోని బోయపూర్ గ్రామానికి చెందిన రామచంద్రయ్యకు నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల రాజేష్ రెడ్డి చేతుల మీదుగా శనివారం నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసర్ల సైదులు ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## బైపాస్ బాధితులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

**- సిపిఐ జిల్లా సమితి సభ్యులు శ్రీనివాసులు**




**చారకొండ, మార్చి 29 (జనంసాక్షి)**
చారకొండ మండల కేంద్రంలో జాతీయ 167 బైపాస్ రోడ్డుకు 29 మంది ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇంటి స్థలం కేటాయించి ఇల్లు నిర్మించి ఆదుకోవాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం స్పందించకపోవడంతో 14 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టగా ప్రభుత్వం దిగివచ్చి బాధితులకు 15 రోజులలో ఇంటి స్థలం కేటాయించి ఇస్తామని హామీ ఇచ్చింది అన్నారు. కానీ నేటికీ నెల రోజులు గడుస్తున్నా ఇచ్చిన హామీని నెరవేర్చలేదన్నారు . ఇచ్చిన మాట ప్రకారం బాధితులకు స్థలం కేటాయించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తే స్వయంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పేదల పక్షాన ఆందోళన కార్యక్రమాలను మళ్లీ చేపడుతామని హెచ్చరించారు.

## అక్రమ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

**- బిజెపి పట్టణ అధ్యక్షుడు రామాంజనేయులు**



**గద్వాల్ రూరల్ మార్చి 29(జనంసాక్షి)**
అక్రమ కబ్జాదారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు రామాంజనేయులు కోరారు.

శనివారం గద్వాల పట్టణంలోని అనంత ఫంక్షన్ హాల్‌కు అనుకోని ఉన్న పురాతన బావిని పూడ్చి వేయడం దారుణం మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె. అరుణమ్మ అదేనుసారం పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ఆధ్వర్యంలో కొత్త బావి దగ్గర ఒక్క రోజు దీక్ష.ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు టి.రామాంజనేయులు హాజరై మాట్లాడారు. మున్సిపాలిటీ దగ్గర ఉన్న లింగమ్మ,చొక్కమ్మ బావులను డీకే అరుణమ్మ హయంలో పునరుద్ధరించి ఆ బావులను గద్వాల జాతరలో బ్రహ్మోత్సవాలకు ఉపయోగించే వారని ఇక్కడున్న జిల్లా అధికారులకు పిర్యాదు చేస్తున్న స్పందించక పోగా కబ్జా దారులకు అండగా నిలవడంతో అక్రమార్కులకు ఆడిందే ఆట పాడిందే పాటగా మారిపోయిందన్నారు. కొత్త బావిని పూడ్చడానికి టిప్పర్లతో మట్టిని తరలించి దాదాపు 90% బావిని పూడ్చివేసిన కూడా అధికారులు అటు కన్నెత్తి చూడడం లేదంటే డబ్బులు చేతులు మారుతున్నట్టు కనిపిస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఆక్రమణకు గురైన స్థలాన్ని కాపాడి ఆ అక్రమ కబ్జా దారులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం దీక్షలో పాల్గొన్న వారికి నిమ్మ రసం ఇచ్చి దీక్షను విరమింప చేసిన బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు బండల వెంకట రాములు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు రజక నరసింహా, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జీపీ ఆధ్వర్యంలో చలి వేంద్రాలు ఏర్పాటు

**న్యాల్ కల్, మార్చు 29, (జనం సాక్షి) :**
ప్రయాణికులు, విద్యార్థునులు, వాహన చోదకులు, తదితరుల దాహార్తిని తీర్చేందుకు శనివారం సాయంత్రం చలి వేంద్రాలను ప్రారంభించారు. మండల కేంద్రము న్యాల్ కల్ లోని ఆర్టీసీ ప్రాంగణ ఆవరణ, హద్దునూర్ లోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ ఏడాది వేసవి ముగిసేంతవరకు కొనసాగనించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి ధనరాజ్ తెలిపారు. న్యాల్ కల్ లో స్థానిక సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి చలివేంద్రాన్ని ప్రారంభించారు. స్థానికులు సత్తయ్య, విశ్వనాథ్, బసవరాజ్, సురేష్, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికుల సేవ దేశ సేవ

### తూప్రాన్ ప్రెస్ క్లబ్ సేవలు అభినందనీయం

### తూప్రాన్ ఆర్డీవో జయచంద్రా రెడ్డి




**తూప్రాన్ మార్చి 29( జనం సాక్షి):** సైనికులు దేశం కోసం సేవ చేస్తే పారిశుధ్య కార్మికులు ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేస్తున్నారని వారు చేసే సేవ దేశ సేవతో సమానమని తూప్రాన్ రెవెన్యూ డివిజనల్ అధికారి జయచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఉదయం తూప్రాన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తూప్రాన్ మున్సిపల్ సిబ్బందికి ఉగాది పర్వదిన సందర్భంగా ఉత్తమ సేవా పురస్కార అవార్డులు ఇవ్వడం గర్వించదగినదని వారి సేవలను గుర్తించి ఉగాది పురస్కార అవార్డ్ ప్రధానోత్సవము చేయడం తూప్రాన్ ప్రెస్ క్లబ్ సేవలు అభినందనీయం అని ఆయన అన్నారు. పట్టణాల్లో, పల్లెల్లో వీధులు శుభ్రంగా ఉండడానికి కారణం కేవలం పారిశుధ్య కార్మికులు మాత్రమే అని అలాంటి వారికి ఎంత చేసినా తక్కువేనని అన్నారు.

ప్రతి పారిశుధ్య కార్మికునికి స్టీల్ వాటర్ బాటిల్ ను తన వంతుగా ఉచితంగా అందిస్తానని పేర్కొంటూ అప్పటికప్పుడే ఒక మూడు నాణ్యమైన మిల్టన్ కంపెనీకి చెందిన స్టీల్ వాటర్ బాటిళ్లను అందజేశారు. మిగతా వారికి ఇవ్వడానికి మున్సిపల్ కమిషనర్ కు అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి మాట్లాడుతూ విధినిర్వహణ లో పారిశుధ్య కార్మికులు పడుతున్న పాట్లు కృషి అభినందనీయమని ప్రతి పనికి ముందుండి సేవలు అందిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం అని పేర్కొంటూ అలాంటి వారికి తూప్రాన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవా సన్మాన పత్రం బహుకరించడం అందరూ మరింత బాధ్యతగా వ్యవహరించి ఉత్తమ సేవలు అందిస్తారని తెలిపారు. తూప్రాన్ ప్రెస్ క్లబ్ నాయకులు వార్తల సేకరణలో ఎంతో బిజీగా ఉన్నా ఇంత మంచి కార్యక్రమానికి ఆర్గనైజ్ చేసి పారిశుధ్య కార్మికుల సేవలు గుర్తించి చిరకాలం నిలిచే సర్టిఫికెట్ అందజేయడం వారి పూర్వజన్మ సుకృతం అని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు మండుటెండలో సైతం నిలిచి ప్రజలకోసం అహర్నిశలు చేస్తున్న కృషి సేవా అభినందనీయమని వారి సేవలను శ్లాఘించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంఠాయపాలెం వేణుగోపాల్, భాస్కర్ గౌడ్ లు ఒకరోజు ముందు వారి దృఢ సంకల్పంతో ముందుకు వచ్చి అమలు చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంఠాయపాలెం వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి జీ. భాస్కర్ గౌడ్, ముఖ్య సలహాదారు సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ లయన్ డాక్టర్ జానకిరామ్, సీనియర్ జర్నలిస్ట్ లు శివశంకర్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, పి.నగేష్ గుప్త, ఎస్.సందీప్ కుమార్, వి.శివ కృష్ణ గౌడ్, సర్దల స్వామి, జయపాల్ రాథోడ్, మచ్చ యాదగిరి, బాలసాయి హరిప్రసాద్ , కొవ్వూరు శ్రీనివాస్, భూషణం చారి లు పాల్గొనగా కార్యక్రమా నికి అన్ని తానై నడిపించిన సీనియర్ జర్నలిస్ట్ కడివే మోజెస్, మున్సిపల్ మేనేజర్ ఏ.రఘువరన్, మధు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కొర్విపల్లి పాఠశాల్లో ఉగాది సంబరాలు



**చిన్నశంకరంపేట:మార్చ్ 29( జనం సాక్షి)** చిన్నశంకరంపేట మండలం ప్రాథమికోన్నత పాఠశాల కొరివి పల్లిలో విద్యార్థులతో ఉపాధ్యాయులు ఉగాది వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉగాది ఈనెల 30 ఆదివారం రావడంతో ఆరోజు సెలవు ఉంది. దీంతో నూతన సంవత్సర ఉగాది ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరిస్తూ విద్యార్థులతో పచ్చడి చేయించారు. పచ్చడి చేసిన తర్వాత పాఠశాలలోని విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్తులు పచ్చడిని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాగరాజు, చందాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగమేశ్వర్ రెడ్డి, తోటవ్వ, అంగన్వాడి టీచర్ స్వప్న,తోపాటు పలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి వెంకట్ రాంరెడ్డి ఆపన్నహస్తం



**శివ్వంపేట మార్చి 29 జనంసాక్షి :** మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన విభూది ఎల్లయ్య గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ నాలుగు రోజుల క్రితం మరణించారు. గ్రామస్తుల ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న శివ్వంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి తన సొంత డబ్బులు, 5 వేల రూపాయలను శనివారం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అన్నివేళలా అండదండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంచా సత్యనారాయణ రెడ్డి, బజారి నర్సారెడ్డి, బజారి మల్లారెడ్డి, బజారి దినాకర్ రెడ్డి, బాలకృష్ణ గౌడ్, మొయినొద్దీన్, విభూది రాజు, ఎలకంటి వినోద్, ఎరుకలి బాలయ్య, బౌల సత్తయ్య, గ్రామస్తులు, దంతాన్ పల్లి సీఈఆర్ యూత్ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పశువుల మేకల సంత వేలంపాట రూ.37 లక్షలు



**అచ్చంపేట, మార్చి 29 జనం సాక్షి:** మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ యాదయ్య మున్సిపల్ కార్యాలయం నందు, పశువుల మేకల, గొర్రెల సంత వేలం పాట నిర్వహించారు. వేలంను కనకటి ఆంజనేయులు రూ.37లక్షల 5వేలు వేలం దక్కించుకున్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం 2025-2026 సంవత్సరంకు సంత వేలం పాట నిర్వహించారు. వేలం పాట దక్కించుకున్న వారికి మున్సిపల్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. గౌరీ శంకర్, రమేష్ శివ, పర్వతాలు పాల్గొన్నారు.

## శ్రీకాంతరావుకు మాజీ ఎంపీ శుభాకాంక్షలు



**వనపర్తి,మార్చి29 (జనంసాక్షి):** ఈ నెల 31వ తేదీన డిప్యూటీ తహసీల్దార్‌గా పదవీ విరమణ చేయనున్న భక్షి శ్రీకాంత్ రావుకు మాజీ ఎం.పి. రావుల చంద్రశేఖరరెడ్డి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. రావుల తరపున బి.ఆర్.ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ శ్రీకాంత్ రావుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ శ్రీకాంత్ రావు విధులతో పాటు ప్రజా సమస్యలు పరిష్కరించడంలో నిష్ణాతులు అని కొనియాడారు. 1984లో వి.ఓ.గా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి వి.ఏ.ఓ, పంచాయితీ సెక్రటరీ,వి.ఆర్.ఓ, సీనియర్ అసిస్టెంట్,గిర్దావర్, డిప్యూటీ తహసీల్దార్‌గా వివిధ హోదాలలో పని చేసి ప్రజలకు చేరువైనారని అన్నారు.శ్రీకాంత రావు సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి అని ,విశ్రాంత జీవితం సమాజసేవ కోసం ఉపయోగించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎం.డి.గౌస్, వహీద్,కలెక్టరేట్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

**మొగుడంపల్లి, మార్చి 29(జనం సాక్షి ):** విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన ఘటన జహీరాబాద్ మండలంలో చోటుచేసుకుంది. వివరాల మేరకు మండలంలోని గోవిందాపూర్ గ్రామంలోని డా.ఉషా కిరణ్ ఫాంహౌస్ వద్ద శనివారం ఉదయం కరెంటు వైర్లు తెగిపడి అసద్గంజ్ గ్రామానికి చెందిన నరసింహా రెడ్డి (43)పై పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## గ్రామాలలో నాణ్యతలేని సిసి రోడ్లు

### - బిజెపి అధ్యక్షుడు రామాంజనేయులు



**గద్వాల్ రూరల్, మార్చి 29 (జనంసాక్షి)** జోగులంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ నిధుల ద్వారా గ్రామాలలో జరుగుచున్న సీసీ రోడ్ల పనులలో నాణ్యత లేకుండా పనులు జరుగుతున్నాయని బిజెపి అధ్యక్షుడు రామాంజనేయులు ఆరోపించారు. శనివారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నాణ్యత లేని సిసి రోడ్లపై అదనపు కలెక్టర్ నర్సింగరావు కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ నిధుల ద్వారా గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నిధులు ఇష్టారాజ్యంగా ఖర్చు చేస్తూ నాసిరకం పనులు చేశారని ఆరోపించారు. పనులను దగ్గరుండి పర్యవేక్షించాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో పనుల్లో నాణ్యత ప్రశ్నార్థకంగా మారిందని సిసి రోడ్లు డస్ట్ తో కట్టడం వలన 30 ఏళ్లు ఉండాల్సిన రోడ్లు రెండు మూడు నెలలకే బీటలు వారుతున్నాయని క్యూరింగ్ సరిగ్గా చేయడం లేదని నామినేషన్ వేయకుండా సొంత కార్యకర్తలకు ఇవ్వడంతో 6ఇంచులు వేయాల్సిన కాంక్రీట్,4ఇంచులు వేయడంతో రోడ్డులు నాణ్యత లేవని పేర్కొన్నారు.అధికారులు స్పందించి నిధులు దుర్వినియోగంకాకుండా నాణ్యమైన పనులు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా దళితుడి ఇల్లు కూల్చివేత : ఎంఆర్పిఎస్

**చిలప్ చేడ్, మార్చి 29, (జనంసాక్షి) :** ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా దళితుడి ఇల్లు కూల్చివేయడం దారుణం అని ఎంఆర్పిఎస్ నాయకులు పేర్కొన్నారు. 'మండలంలోని చండూర్ గ్రామంలో గ్రామ శివారులోని సర్వే నెంబర్ 2లో మాస పేట యేసయ్య అనే ఒక దళిత వర్గానికి చెందిన వ్యక్తి తన ఇంటి ముందు ఉన్న ఖాళీ స్థలంలో గత 50 సంవత్సరాల నుండి అదే నివాసంలో ఉన్నాడు. ఇంటి స్థలం ముందు చిన్న రేకుల షెడ్డు పాత బెస్మెట్ పైననే కట్టుకున్నాడు. శుక్రవారం ఎమ్మార్వో ఆర్ఐ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూలగొట్టడం జరిగింది' విషయాన్ని ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు మండల కన్వీనర్ ఆశనోల్ దుర్గ దాస్ మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో గంధ గళ్ళ ప్రసాద్ మాదిగ, నల్లోళ్ల మొగులయ్య మాదిగ, ఎల్లయ్య మాదిగ, మామయ్య మాదిగ, లక్ష్మణ్ మాదిగ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## చదువుల్లో 'ప్రగతి' సాధిద్దాం : భీమ్ సాగర్



**పెబ్బేరు మార్చి 28 (జనం సాక్షి)**
విద్యార్థులు చదువుల్లో ప్రగతి సాధించాలని పాఠశాల నిర్వాహకులు భీమ్ సాగర్ అన్నారు. పెబ్బేరు మండల పరిధిలోని వైశాఖపూర్ గ్రామంలోని ప్రగతి విద్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ప్రైవేట్ పాఠశాల అయినప్పటికీ ఇక్కడ నిరుపేద విద్యార్థులకు ఫీజుల్లో రాయితీ కల్పిస్తూ చక్కటి విద్యా బోధన అందించడం శుభసూచికమని హర్షిస్తున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధించారు . పాఠశాల కరస్పాండెంట్ గా జానేట్, ప్రిన్సిపాల్ గా ఎండి అల్మాస్, ఇన్చార్జిగా అపర్ణ, వైష్ణవి, ఉపాధ్యాయులుగా విద్యార్థులు బాధ్యతలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల స్పాండెంట్ భీమ్ సాగర్ మాట్లాడుతూ, పేద విద్యార్థులకు విద్యనందిస్తే ఉన్నత శిఖరాలలో అధిరోహిస్తారని అన్నారు. చదువు ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



**అల్లాదుర్గం మార్చి 29 (జనంసాక్షి)**
మండలం లోని బహిరన్ దిబ్బ గ్రామంలో శనివారం అధికారులు పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మల్లయ్య మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, పౌర హక్కుల పై అవగాహన కల్పించారు. కుల వివక్ష నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని తహశీల్దార్ పేర్కొన్నారు. అనంతరం ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. పౌర హక్కులకు భంగం కలిగిస్తే చట్టరిత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శరణప్ప, పంచాయతీ కార్యదర్శి స్వరూప, పోలీస్ సిబ్బంది సికిందర్, నాయకులు, ప్రభు, చెన్నప్ప, మల్లయ్య, వీరప్ప, చంద్రయ్య, సిద్దప్ప, పాపయ్య , ఆంజనేయులు, వీరేశం,తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్జెల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**మక్తల్, మార్చి 29 (జనంసాక్షి)**
మాగనూరు మండలంలోని ఉజ్జల్లి గ్రామంలో అభయ ఆంజనేయ స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రీమియం క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా వ్యవస్థలో అన్ని కుల మతాలకతీతంగా పార్టీలకతీతంగా రాజకీయ రాగద్వేషాలు లేకుండా ప్రజలందరూ సత్సంబంధాలతో కొనసాగించాలనే సంకల్పంతో స్వామివారి ఆంజనేయ స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం గ్రామంలో క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించడం జరిగింది అని తెలిపారు. ముఖ్యంగా గ్రామంలో ఉన్న యువత పెడదారిన పడకుండా ఆటలు పోటీలు అదేవిధంగా అందరినీ కలుపుకొని తత్వంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికలలో బిజెపిని బలోపేతం చేయాలి

**- బిజెపి మెదక్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులకు సన్మానం**

**తూప్రాన్ మార్చి 29( జనం సాక్షి):**
వచ్చే స్థానిక ఎన్నికలలో బిజెపి పార్టీని గ్రామ గ్రామాన ప్రతి వీధిలో బలోపేతం చేయాలని మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకరులు తెలిపారు. బిజెపి తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షుడు భూమనగారి జానకిరామ్ గౌడ్ ఆధ్వర్యంలో కొత్తగా ఎన్నికైన బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మరియు మనోహరాబాద్ కు చెందిన బిజెపి కార్యకర్తలు పార్టీ ఐక్యత బలాన్ని ప్రదర్శించారు జిల్లా అధ్యక్షులను శాలువాలతో సన్మానించారు. విజయాలు సాధించడంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు బలమైన మద్దతును



తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ రామ్‌మోహన్‌గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు దుర్గారాజ్ యాదవ్ సీనియర్ నాయకులు తాటి విట్టల్, కలకల్ మాజీ సర్పంచ్ నాతి మల్లేశ్, ఆర్.మహేష్‌గౌడ్, సర్గం మురళి, జే.సాయిబాబాగౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి శరత్ నరసింహరెడ్డి రసమల్లు వెంకట్, బీజేవైఎం టౌన్ అధ్యక్షుడు కార్తిక్, సంతోష్, బద్రి, మోర్చ్ జిల్లా ఉపాధ్యక్షులు గిరి, సిద్దిరాములు యాదవ్ సాయిబాబా యాదవ్ గట్టు అమర్ పసుల మహేష్ శేఖర్ నవీన్ పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ కానుకను అందజేసిన ఎమ్మెల్యే

**గద్వాల్ రూరల్ మార్చి 29(జనంసాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం సోదరి సోదరులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రంజాన్ కానుకను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పవిత్ర రంజాన్ మాసంలో ఎంతో కటోర ఉపవాస దీక్షలను,దైవ ప్రార్థనలు చేసి సాధారణ జీవన సాధనకు జీవిత పరమార్థాన్ని గ్రహించేందుకు,వ్యక్తిగత క్రమశిక్షణ పెంపొందించేందుకు సహాయపడతాయని అన్నారు. ముస్లిం సోదరుల ఆకాంక్షలు దేవుని దీవెనలతో సాకారం కావాలని ముస్లిం సోదరులు ప్రతి ఒక్కరూ ఉపవాస దీక్షను నిర్వహిస్తూ అల్లా ఆశీస్సులు



ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తైబజార్ వేలంపాట 4. 13లక్షలు



**మల్దకల్ మార్చి 29(జనంసాక్షి)** మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం మండల పంచాయతీ అధికారి రాజశేఖర్ సమక్షంలో గ్రామం వార సంత 2025-26 సంవత్సరానికి గాను తై బజారు వేలం పాట నిర్వహించారు. కంసాలి వీరన్న,వడ్డే చిన్న ఆంజనేయులు ఇద్దరు వ్యక్తులు పోటీపడి వడ్డే చిన్న ఆంజనేయులు 4,13, 266/రూపాయలకు వేలంపాట దక్కించుకున్నా రు. పంచాయతీ కార్యదర్శి తిరుమలయ్య,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు

**- వికాస్ భారత్ స్టేట్ లెవెల్ కాంపిటీషన్‌లో ముగ్గురు విద్యార్థుల ప్రతిభ**

**చిన్నశంకరంపేట, మార్చ్ 29( జనం సాక్షి)**
వికాస్ భారత్ యూత్ పార్లమెంట్లో భాగంగా స్టేట్ లెవెల్ కాంపిటీషన్ కి చిన్నశంకరంపేట మండలం రుద్రారం గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఆయా రంగాలలో తమదమ ప్రతిభను రాయల్ డిగ్రీ కాలేజీలో తృతీయ సంవత్సరం చదువుతున్న కాసిం తండ్రి కుమారుడు సెలెక్ట్ అయ్యాడు. అదే కుటుంబానికి చెందిన సయ్యద్ భాష కూతురు సారిబా కౌసర్ (టీజీఆర్జెసి) మెదక్ పాఠశాలలో 9వ తరగతి చదువుతూ అండర్ 17 రబ్బి పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం సాధించి జాతీయ స్థాయికి సెలెక్ట్ అయ్యారు. చందంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న సండ్డు గణేష్ కూతురు సందు అచ్యుత విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ఎరుకల నాంచారి సోదివేషమును ధరించి, రాష్ట్రస్థాయిలో ఉత్తమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇకపోతే క్రీడారంగంలో గైనికాడి శ్రీకాంత్ కుమారుడు కూడా క్రికెట్ క్రీడా విభాగంలో హైదరాబాద్ జట్టు తరుపున ఆడి బెంగళూరు, చండీగర్, ఢిల్లీ, రాష్ట్రాలలో తన సత్తాను చాటారు ఇదిలా ఉండగా అదే గ్రామానికి చెందిన సయ్యద్ నయీమ్ కుమారుడు తెలుగు భాష ఉపాధ్యాయుడిగా శ్రీ చైతన్య ప్రైవేట్ పాఠశాల లో పనిచేస్తూ తనకు కవిత్వం పై ఉన్న మక్కువతో దాశరథి సాహిత్య అకాడమీ నుండి ప్రశంసా పత్రాలను పొంది ఇటీవల మెదక్ జిల్లా రచయితల సంఘం వారు నిర్వహించిన కవి సమ్మేళనంలో పాల్గొని ప్రశంసా పత్రాలతో పాటు ఉగాది పురస్కల





అవార్డులను పొందారు.
అదే విధంగా విశ్వాస వాసు నామ సంవత్సరంలో కూడా ఉద్యోగం గ్రామ విద్యార్థిని విద్యార్థులు యువతీ యువకులు చక్కటి ప్రతిభను ఘనపరచాలని గ్రామ ప్రజలు వారిని అభినందిస్తూ క్రీడా పోటీల్లో సత్తా చాటాలని తాజా మాజీ సర్పంచ్ మంచాల లక్ష్మణ్ వారిని అభినందిస్తూ పేర్కొన్నారు.




## క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించిన ఏపీడి



**న్యాల్ కల్, మార్చి 29, (జనం సాక్షి) :**
మండల కేంద్రమైన న్యాల్ కల్, మండలంలోని అతనూరు గ్రామంలో ఉపాధి హామీ పథకములో కొనసాగుతున్న పలు పనులను డిఆర్డిఏ ఏపీడి బాలరాజు శనివారం పనులను పరిశీలించారు. ప్లాంటేషన్ మేనేజర్ మణికుమార్, మండల ఏపీఓ రంగారావులతో కలిసి న్యాల్ కల్ (రైతు టీ.మాణిక్ )లోని మామిడి తోట, అత్నూరులోని పశువుల పాకను పరిశీలించారు. నిర్వహణపై ఎప్పటికప్పుడు దృష్టిసారించాలని, ప్రాజెక్టు విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను ఆదేశించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఢీఆర్డిఏ ఏపిడి బాలరాజు.. ప్లాంటేషన్ మేనేజర్, ఏపీఓ, టిఏ, ఈసీ, సిఓలతో పథకాల అమల తీరుపై సమీక్ష నిర్వహించారు.

# బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**కౌడిపల్లి మార్చి 29, ( జనంసాక్షి )**
మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం బురుగడ్డ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి అతని కాలునీ తొలగించడంతో కాశ బోయిన వెంకటేష్, కుటుంబ సభ్యులను పరామర్శించి బిఆర్ఎస్ పార్టీ తరపున ఒక లక్ష రూపాయల చెక్కుని అందించారు. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల శ్రావణ్ అనారోగ్యంతో అనారోగ్యంతో హాస్పిటల్ అడ్మిట్ అవ్వడంతో హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ముప్పై వేల రూపాయల చెక్కును అందించారు. రైలాపూర్ గ్రామానికి చెందిన దత్తోజు రామలింగం, 54 వేల రూపాయల చెక్కును అందించారు. సదాశివ పల్లి గ్రామానికి చెందిన రవిశంకర్ గౌడ్ కి, 18 వేల రూపాయలు చెక్కును అందించారు.

అనంతరం కౌడిపల్లి గ్రామంలో దుర్గా రెడ్డి,నివాసానికి చేరుకొని కార్యకర్తలందరితో మాట్లాడుతూ... కౌడిపల్లి మండలానికి చెందిన పరిసర గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్క కార్యకర్త తెలుసుకొని తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అసలే ఎండాకాలం కావడంతో రైతులకు ప్రజలకు నీటి కొరత ఎక్కువ ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో వ్యవసాయ బోర్లలో నీళ్లు ఇంకిపోయయి రైతులకు పంట నష్టం కూడా జరిగే అవకాశం ఉందన్నారు. కాబట్టి దీన్ని ముందుగానే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కార్యకర్తలకు రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల అధ్యక్షుడు సారా రామ గౌడ్, బిఆర్ఎస్ యువ నాయకులు పోల నవీన్, సందీప్, సంగప్ప, మహమ్మద్ నగర్ మాజీ సర్పంచ్ మైపాల్ రెడ్డి, నాగ్సన్ పల్లి మాజీ సర్పంచ్ ఎల్లం, బుజరంపేట మాజీ సర్పంచ్ నాయికోటి రాజు, కుకట్లపల్లి మాజీ సర్పంచ్ కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఒకటో వార్డులో దొంగల హల్‌చల్



**జోగిపేట మార్చి29( జనం సాక్షి)**
అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో దొంగలు హల్‌చల్ చేశారు. పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం వెనకాల గల రవీందర్ రెడ్డి ఇంట్లో దొంగలు దూరి అందులోని నాలుగు బైకులను ధ్వంసం చేశారు. దొంగలు పెట్రోల్‌ను బైక్‌లోని సామాగ్రిని బండరాళ్ల సాయంతో ఊడబీకి ఎత్తుకెళ్లారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. పోలీసులు గస్తీ తిరగడం లేదని సీసీ కెమెరాలు కూడా పనిచేయడం లేదని అందుకే దొంగలకు దొంగతనాలు చేసుకునేందుకు ఈజీగా అవుతున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు.

## సింగల్ విండో రుణాలను సకాలంలో చెల్లించండి



**మల్దకల్ మార్చి 29(జనంసాక్షి)**
సింగల్ విండో రుణాలను సకాలంలో చెల్లించాలని సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి కోరారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శనివారం సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. 2025-2026సంవత్సరంనకు కొత్తగా దీర్ఘ కాలిక రుణాలను రూ.2 కోట్లు, క్రాప్ లోన్స్ 2కోట్ల రూపాయలను ఇవ్వాలని టార్గెట్ పెట్టుకోవడం, దీర్ఘాకాళిక రుణాలు ఇచ్చుటకు 2025-26 సంవత్సరమునకు అర్హత సాధించటం లక్ష్యాలను పెట్టుకున్నారు. 2024- 2025జమ ఖర్చులను ఆమోదించారు. సింగల్ విండో రుణాలను సకాలంలో చెల్లించాలని,ఇప్పటికీ రెండు కోట్లు పైగా రుణాలు ఇచ్చేందుకు టార్గెట్ పెట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు తిమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు కె.విష్ణు,సింగల్ విండో డైరెక్టర్లు రామకృష్ణ, రమేష్,శేషమ్మ ,విష్ణు,ఏబెల్,లోక్య నాయక్ సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం



**చేర్యాల (జనంసాక్షి) మార్చి 29 :**
ఇటీవల చేర్యాల కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన వీరన్నపేట వాసి ఆరేళ్ల వీరమల్లయ్య, ఆకునూరు గ్రామ వాసి తాటికొండ ప్రణిత్ లను శనివారం సిపిఎం నాయకులు శాలువతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. చేర్యాల కోర్టు అభివృదికి, పేద ప్రజలకు,బాధితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ళబండి శశిధర్, శేట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో, బద్దిపడిగే క్రిష్ణరెడ్డి, ఆలేటి యాదగిరి, చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, కొమురవెల్లి మండల కార్యదర్శి తాడూరు రవీందర్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ళబండి నాగరాజు, దాసరి ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఐవిఎఫ్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం



**తూప్రాన్ మార్చి 29( జనం సాక్షి):**
ఐవిఎఫ్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉప్పల నరసింహులు గుప్త తెలిపారు. తూప్రాల్లో సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద అమావాస్య అన్నదాన కార్యక్రమాన్న గంప అనురాధ చంద్రశేఖర్ వారి కుమారుడు నాగరాజ వారి తాత గంప లక్ష్మయ్య రత్నమ్మ తల్లిదండ్రులు గంప పెంటయ్య అన్నపూర్ణ పేరున అన్నదానం నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని మున్సిపల్ కేంద్రాలలో మండల కేంద్రాలలో అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోవూరు శ్రీనివాస్, ఆదివారం అమావాస్య అన్నదానం చైర్మన్ కొడిప్యాక నాగరాజు, చందా నారాయణ, బిక్షపతి, నాగరాజు, నగేష్, రమేష్, ప్రవీణ్, బుక్క విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉగాది పచ్చడి వితరణ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి) :**
పట్టణంలోని శ్రీ హంసవాహిని ఉన్నత పాఠశాలలో శనివారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు షడ్రుచులను కలిపి పచ్చడిని తయారు చేశారు. ఈ సందర్భ ంగా ప్రిన్సిపల్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. తెలుగు నూతన సంవత్సరాది ఆరంభానికి ఉగాది వేడుక పునాది అన్నా రు. ఉపాధ్యాయులు సుజాత, నమ్రత, షమీనా, సౌజన్య, విజయ, అమల, తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.



## కొండాపూర్ ఎంపీడీవో ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**కొండాపూర్ మార్చ్ 29 (జనం సాక్షి) :** మండల కేంద్రంలో ప్రధాన రోడ్డు పక్కన చలివేంద్రంను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వేసవి బారి నుంచి ప్రజలు తమకు తాముగా రక్షించుకోవాలని డాక్టర్లు చెప్పే సూచనలు పాటించాలని తెలిపారు. అత్యవసర సమయాల్లో మాత్రమే బయటికి వెళ్లాలని, బయటికి వెళ్లేటప్పుడు ఒక టవలు లేదా గొడుగును వాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మర్రి ప్రదీప్ కుమార్, కొండాపూర్ పంచాయతి సెక్రటరీ ఓం ప్రకాష్, కొండాపూర్ మాజీ సర్పంచ్, పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.



## బైక్‌పై లిఫ్ట్ ఇచ్చి.. బంగారం కొట్టేసి..

### - నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**చిన్న శంకరంపేట మార్చ్ 29( జనం సాక్షి)**
బైక్‌పై లిఫ్ట్ ఇచ్చి.. బంగారం కొట్టేసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు.. సంగాయిపల్లి గ్రామంలో 12 తారీకు శివంపేట మండలం తిమ్మాపూర్‌కు చెందిన ఓగ్గు కలమ్మ సంగాయిపల్లిలో మల్లన్న జాతరకు గవలపల్లి ఎక్స్ రోడ్ నుండి నడుచుకుంటూ వెళ్తుండగా ఇద్దరు దుండగులు ఒకరు కలమ్మను ద్విచక్ర వాహనంపై లిఫ్ట్ ఇచ్చి ముందుకు తీసుకెళ్లారు. కలమ్మ కంట్లో కారం చల్లి మూడు తులాలు బంగారు ఆభరణాలను అపహరించిన ఇద్దరు నిందితులను చిన్నశంకరంపేట పోలీస్ స్టేషన్‌లో శనివారం అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్లు తూప్రాన్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈజీ మనకి అలవాటు పడ్డి ఇలాంటి గొలుసు దొంగతనాలు చేసి యువకులు జీవితాలు నాశనం చేసుకోవద్దని చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు.



## జర్నలిస్టు కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే భరోసా



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 29(జనంసాక్షి):** ఆంధ్రప్రభ నాగర్ కర్నూల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎస్-ఎస్ బాబు కుమారుడు యోగి వర్మ అకస్మాత్తుగా మరణించడం తో ఆ కుటుంబానికి నేనున్నానంటూ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి బరోసా కల్పించారు. నాగర్ కర్నూల్ జిల్లా ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ ఎస్ ఎస్ బాబు కుమారుడు యోగి వర్మ (27) హైదరాబాద్ ఇండోర్ స్టేడియం లో షటిల్ ఆడుతూ బ్రెయిన్ స్ట్రోక్ గురై ఫిబ్రవరి 22 సాయంత్రం ఏడు గంటలకు మరణించడం జరిగింది. అంత్యక్రియలు యోగి వర్మ అమ్మమ్మ స్వగ్రామమైన శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస గ్రామంలో నిర్వహించారు. అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి ఎస్ ఎస్ బాబు కుటుంబం చేరుకున్నారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. భగవంతుడు మీ కుటుంబానికి తీరని అన్యాయం చేశారంటూ భావోద్వేగానికి గురయ్యారు. కొడుకైన కూతురైన ఇక కూతురు లోనే చూసుకోవాలన్నారు అధైర్య పడవద్దు నేనున్నానని భరోసా కల్పించారు. బిఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

## తెలుగుదేశంతోనే అభివృద్ధి సాధ్యం

**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఒగ్గు రాజు**



**చేర్యాల (జనంసాక్షి) మార్చి 29 :** తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఒగ్గు రాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణంలో బాలాజీ సినిమా టాకీస్ చౌరస్తాలో జెండా ఆవిష్కరించి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఒగ్గు రాజు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ రానున్న రోజుల్లో తెలంగాణలో పార్టీ పునర్జీవం పోసుకుని మళ్లీ జనంలో జెండా ఎత్తెకుని తిరిగే రోజులు చేరువలోనే ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మిట్టపల్లి నారాయణరెడ్డి, పాము శివలింగం, మధు, బిక్షపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్పిటల్స్‌లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**నర్సాపూర్ మార్చి 29 (జనం సాక్షి)** జిల్లాలో హాస్పిటల్స్ లలో వైద్య ప్రమాణాలు పెంచేందుకే ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం రోజున తెల్లవారుజామున నర్సాపూర్ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్ లోని రికార్డులను సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని పరిరక్షిస్తూ వైద్యాన్ని పేదలకు అతి చేరువలోకి తెస్తూ, పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏరియా ఆసుపత్రి లోని ఆత్యావసర చికిత్స విభాగం ఇన్ పేషంట్ వార్డ్, ఔషధాలను నిలువ ఉంచిన డ్రగ్ స్టోర్ తదితర విభాగాలను పరిశీలించడం జరిగిందని మెదక్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పనితీరు రాత్రి వేళలో కూడా ఆదర్శంగా ఉందని వైద్యాధికారులు సిబ్బంది అందరూ అందుబాటులో ఉంటూ విధులను క్రమశిక్షణగా నిర్వహిస్తున్నారని చెప్పారు. రోగులతో మాట్లాడి వారికి రాత్రి వేళలో అందుతున్న సదుపాయాలు. వారి ఆరోగ్యం గురించి ఆరా తీసినట్లు వివరించారు. కౌడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయగా ఆ సమయంలో కూడా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటం చూసి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రం లోనే మెదక్ జిల్లా వైద్య సేవలలో మొదటి స్తానంలో నిల పెట్టడానికి వైద్యశాఖలోని అన్నీ విభాగాలు కృషి చేస్తున్నాయని ఇ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్యాధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇఫ్తార్ మతసామరస్యానికి ప్రతీక




**- మాజీ శాసన సభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి**



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 29(జనంసాక్షి)** ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలు అని,ఆ అల్లా దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు చేసే ఉపవాస దీక్షలు ఫలించాలి అని నాగర్ కర్నూల్ మాజీ శాసన సభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు,శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్స్ హాల్ లో రంజాన్ పండుగ సందర్భంగా నాగర్ కర్నూల్ నియోజకవర్గ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైన పెద్దదిగా భావించే రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో సంతోషంగా కుటుంబ సభ్యులతో కలిసిమెలసి జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మస్జీద్ ఇమామ్, మౌజన్ లను శాలువలు పూలమాలలతో ఘనంగా సత్కరించి,ఒక్కొక్కరికి 2500 రూపాయల చొప్పున తోఫాలను అందించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మహమ్మద్ సాదిక్ పాషా, షేక్ యాకుబ్ బావజీర్, షేక్ ఫరీద్ అహ్మద్, సయ్యద్ రఫీ యొద్దీన్, కొట్టం దర్గా ముతవల్లి ఖాజా బాబా, ఇమామ్ అబ్దుల్ హక్, మాజీ కౌన్సిలర్ షాజహాన్, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ముస్తాక్, మాజీ గ్రంథాలయ చైర్మన్ హనుమంతరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాబురావు, బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు షఫీ ఉల్లా ఖాన్, మహమ్మద్ నేహాల్, హమీద్ ఖాన్, గఫూర్, మహమ్మద్ సాజిద్, వాజిద్, జలీల్,పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా అమావాస్య వేడుకలు

అమావాస్య వేడుకలు వైభవంగా జరిగాయి. తెల్లవారుజామున మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు స్వామివారి దర్శనానికి బారులు తీరారు.



కొండాపూర్ మండలంలో..

**కొండాపూర్ మండలంలో** మాందాపూర్ శని ఘాట్ దేవస్థానంలో భక్తులు బారులు తీరారు. శనివారం అమావాస్య ఒకేరోజు రావడంతో మాందాపూర్ దేవాలయంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కుటుంబ సమేతంగా శని దేవున్ని దర్శించుకున్నారు. గొల్లపల్లి సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి శని దేవునికి తైలాభిషేకం చేశారు.



రాయికోడ్‌లో..

**రాయికోడ్‌లో** భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, ఈవో శివ రుద్రప్పలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ ఇందూరి కృష్ణ, పలువురు అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్ పట్టణంలో** మహా మంగళహారతి అనంతరం సవితబాయి అంబదాస్ రావు ,గణేష్ రావు కుటుంబ సభ్యులు అన్నదాన కర్తలుగా వ్యవహరించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిన్న కృష్ణయ్య ,పోలేపల్లి అనంత కుమార్, బి. శ్రీనివాసులు,వాకిటి అంజయ్య , జానమొల్ల పాపిరెడ్డి, నవీన్, పి .నాగరాజు, పెద్ద వెంకటయ్య ,సివి.ప్రవీణ్,వంశీ, తిప్పిరెడ్డి ,రవి , గుడిగండ్ల నర్సింహారెడ్డి పాల్గొన్నారు.



మక్తల్ పట్టణంలో

**సప్తపురి శనిఘాట్‌లో భక్తుల సందడి**



సప్తపురి శనిఘాట్‌లో

**ఝరాసంగం, మార్చి 29(జనం సాక్షి):** ఝరాసంగం మండల పరిధిలోని ఏడాకులపల్లి సప్తపురి శనిఘాట్ శనీశ్వరాలయంలో శని అమావాస్య పురస్కరించుకొని భక్తుల సందడి నెలకొంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

**భక్తులతో కిటకిటలాడిన శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం**

**మల్దకల్ మార్చి 29(జనంసాక్షి)** శ్రీతిమ్మప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే దేవాలయంలో భక్తులు క్యూ లైన్ లో నిల్చుని దర్శనం చేసుకున్నారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా గదారం గ్రామానికి చెందిన వీరన్న సత్యమ్మ దంపతులు అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈఒ సత్య చంద్రారెడ్డి, చంద్రశేఖర రావు,శివాజీ,గోవర్ధన్ శెట్టి, రాముడు తదితరులు పాల్గొన్నారు.





## పాత్రికేయుని పరామర్శించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,మార్చి 29(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలో ఆంధ్రప్రభ జిల్లా స్టాప్ రిపోర్టర్ విధులు నిర్వహిస్తున్న ఎస్.ఎస్ బాబు కుమారుడు యోగి వర్మ (27) హైదరాబాద్ లోగల షటిల్ ఇండోర్ స్టేడియంలో షటిల్ ఆడుతూ గుండెపోటుతో గత నెల 22 రాత్రి మరణించారు. వారి అంత్యక్రియలు ఆంధ్రాలో అమ్మమ్మ ఊరు శ్రీకాకుళంలో నిర్వహించారు. ప్రస్తుతం ఎస్ ఎస్ బాబు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చేరుకున్నారని సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కుచుకుళ్ల రాజేష్ రెడ్డి తన కుటుంబాన్ని పరామర్శించారు. అధైర్య పడవద్దని ,అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వారితోపాటు సీనియర్ పాత్రికేయులు విజయ్ కుమార్ గౌడ్, కందికొండ మోహన్, వెలుగు సత్యం ఈనాడు మల్లేష్ ,ప్రదీప్, విజయ్ క్రాంతి మల్లేష్, 18వ వార్డు కౌన్సిలర్ జక్క రాజ్ కుమార్ రెడ్డి, పాపిరెడ్డి. శ్రీనగర్ కాలనీవాసుల జానకి రాములు, కృష్ణారెడ్డి బాలు నాయక్, యుగంధర్ రెడ్డి తదితరులు వారి గృహంకి వెళ్లి పరామర్శించారు.

## జోరుగా ఇసుక దందా

ఇసుక తరలింపుకు వాడటం ఏమిటి అని, ప్రజలు ముక్కున వెలువేసుంటున్నారు. మట్టి, అనుమతుల ఇచ్చే టప్పుడే ట్రాక్టర్స్ నెంబర్స్‌ను పూర్తిగా పరిశీలించి అనుమతులు ఇవ్వాలని ట్రాక్టర్ ఇంజన్, ట్రాలీపై ఆర్టిఓ ద్వారా వచ్చే నెంబర్లను కనిపించే విధంగా వ్రాయించాలని, ద్విచక్ర వాహనాలకు మాదిరిగా కొన్ని ట్రాక్టర్స్ యజమానులు రాసుకున్నారని, ఏదైనా ప్రమాదం జారిగితే, నెంబర్ లేని వాహనాలను గుర్తించటంలో పెద్ద సమస్య ఏర్పడుతుందని, సంబంధిత ఆర్టిఓ అధికారులు మండల పరిధిలో ఉన్న అన్ని ట్రాక్టర్స్, ట్రాలీలను పరిశీలించి నెంబర్స్ కనిపించే విదంగా చర్యలు తీసుకువాలని ప్రజలు కోరుతున్నారు.

## పది పరీక్ష కేంద్రాల్లో డిఇఒ తనిఖీలు

సెల్ ఫోన్‌ను అనుమతించవద్దని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా చూడాలని తెలిపారు. పాలెం పాఠశాలలో 206 మంది విద్యార్థులకు 206 మంది విద్యార్థులు, బిజినపల్లి బాలికల పాఠశాలలో 170 మంది విద్యార్థులకు 170 మంది విద్యార్థులు, బాలుర ఉన్నత పాఠశాలలో 156 మంది విద్యార్థులకు 155 మంది విద్యార్థులు,అల్ సెంట్ హైస్కూల్ లో 200 మంది విద్యార్థులకు 200 మంది విద్యార్థులు నేటి బయోసైన్స్ పరీక్షకు హాజరయ్యారని డీఈవో తెలిపారు.

## అర్ధరాత్రి ఆకునూరులో అక్రమ రవాణ



**చేర్యాల (జనంసాక్షి) మార్చి 29 :** అర్ధరాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న సంఘటన మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ ఆకునూరు గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గవ్వంత ఇసుక కూడా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లకుండా గ్రామస్థులు ఐకమత్యంగా కలిసి ఖనిజ సంపదను కపడుతుంటే గ్రామంలోని కొంతమంది నాయకుల అండదండలతోనే దొంగతనంగా అక్రమ రవాణా చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఆకునూరు గ్రామం నుండి ఇసుక అక్రమ తరలింపు విషయంలో గ్రామస్తులు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేసినా నాయకుల అండతో అక్రమంగా తరలిస్తున్నా ఇటు పోలీసులు అటు రెవెన్యూ అధికారులు అక్రమ రవాణాపై దృష్టి సరించకపోవడం, ఏలాంటి చర్యలు తీసుకొక పోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు, అధికారులు ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే ఆకునూరు గ్రామ ప్రజల సహజ వనరుల సంపాదను తరలిస్తే గ్రామస్థులు అందరూ ఏకమై ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాము పట్టణ ఉపాధ్యక్షులు శ్రీరామ్ నగర్ కర్నూల్ జిల్లా నందమూరి బాలకృష్ణ అధ్యక్షులు యాదగిరి సుబ్బారెడ్డి ఎండి సుల్తాన్ తీగల శ్రీకాంత్ దివాకర్ విష్ణు కాజా వాసు తదితరులు పాల్గొన్నారు.

**ఖిల్లా ఘనపురం మండలంలో**



**ఖిల్లా ఘనపురం, 29 మార్చి (జనం సాక్షి) :** ఖిల్లా ఘనపురం మండలంలో జాతీయ తెలుగు దేశం పార్టీ 42 సంవత్సరాలు పూర్తి చెసుకొని 43 సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా శనివారం నాడు టిడిపి మండల అధ్యక్షులు యాదయ్య ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో పార్టీ జెండాను కార్యకర్తల సమక్షంలో ఎగర వేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు గత 43 క్రితం తెలుగు వారి అభ్యున్నత్తికై బడుగు బలహీన వర్గాల ప్రజల అవసరాలను తీర్చి అన్ని వర్గాల పేద ప్రజలను అన్ని రంగాలలో ముందుకు తీసుకరావడానికి టిడిపి ఎంతో కృషి చేసిందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో పార్టీకి కార్యకర్తలు పట్టు కొమ్మలాగా ఉన్నారని, భవిష్యత్తులో తెలంగాణాలో తెలుగుదేశం పార్టీ పునర్జీవం పోసుకొనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యాదయ్య, శ్రీనివాసులు, కుమ్మరి శ్రీను , బొప్పాల్ రాజు, శేషయ్య, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

**పేటలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ



వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా పళ్ళ వీధిలో టిడిపి జెండా ఆవిష్కరణ తోపాటు పేదలకు పండ్లు పంపిణి చేశారు.సరాఫ్ బజార్ బాలాజీ మందిర్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పార్టీ సీనియర్ నాయకుడు ఓం ప్రకాష్ ముదిరాజ్ మాట్లాడు తు తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో ఎన్టీఆర్ చంద్రబా బు నాయుడు బడుగు బల హీన వర్గ ప్రజల అభివృద్ధికి సైనికుల్లా పనిచేసి తెలుగోడి ఘనకీర్తిని దేశ నలు దిశల చాటిన మహెూన్నత నాయకులనిఅన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారం తో తెలంగాణ లో టిడిపి పార్టీకి పూర్వ వైభవం తెస్తామని అన్నారు ఈకార్యా క్రమం లో రాష్ట్ర టిడిపి నాయ కులు జహీర్ అహ్మద్ యాబ న్న చౌదరి వద్ది నారాయణ భీమన్న వద్ది నారాయణ పెంటయ్య గోపాల్ యాదవ్ ,రాములు పి, రాములు కిష్టప్ప లక్ష్మప్ప సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**తెలుగుదేశం పార్టీ చేసిన సేవలు ప్రజలు మరువరు**

**తూప్రాన్, మార్చి 29 (జనంసాక్షి) :** తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో చేసిన అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రజలు మరువరని మెదక్ పార్లమెంట్ టిడిపి కమిటీ



సభ్యులు ఉప్పల్ అశోక్ గుప్తా తెలిపారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆర్మీ బావా దినోత్సవ వేడుకలు మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలు పరిపాలనలో చేసిన మార్పులు ప్రజలకు చేరువలో పరిపాలన ఉండాలని ఉద్దేశంతో మండల వ్యవస్థను తీసుకువచ్చారని అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని సర్వతోముఖాభి వృద్ధంగా అనేక అభివృద్ధిలో పనులు చేసి దేశంలో నెంబర్ వన్ ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా అనేక విశిష్ట సేవలతో పాటు అభివృద్ధి పనులు చేస్తున్నాడని ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు.

**మక్తల్ మున్సిపాలిటీ కేంద్రంలో**



**మక్తల్, మార్చి 29 (జనంసాక్షి) :** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ మున్సిపాలిటీ కేంద్రంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నటసార్వభౌమ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గ కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించి నేటికి 43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, అక్షయ్ కుమార్ రెడ్డి, వెంకటేష్, దాసరిపల్లి కృష్ణ, దాసరిపల్లి ఆశప్ప, కాజా పాషా, రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**జడ్చర్ల, మార్చి 29 (జనం సాక్షి):** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని 24వ వార్డు పరిధిలోని క్లబ్ రోడ్‌ల గల ఖువతుల్ ఇస్లాం మసీదులో శనివారం సాయంత్రం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులతో కలిసి కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ముస్లిం సోదరులు ప్రశాంత్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నరసింహారావు, కుర్షిద్, ఇక్బాల్, ఇమాముద్దీన్, కలీం, నూరుద్దీన్ తదితరులు ఉన్నారు.



## బర్దిపూర్ ఆశ్రమంలో పులిమామిడి ప్రత్యేక పూజలు



**సదాశివపేట మార్చి 29( జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా, బర్దిపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖా మణి శ్రీ అవధూతగిరి మహారాజ్ ఆధ్వర్యంలో ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి రాజు శ్రీ శనేశ్వర శని త్రయోదశిని పురస్కరించుకొని తన కుమార్తె పులిమామిడి మాధవి జన్మదిన సందర్భంగా శ్రీ దత్తగిరి ఆశ్రమాన్ని సందర్శించి శనేశ్వర స్వామికి ప్రత్యేక తైలాభిషేకము నిర్వహించారు. అనంతరం అర్చన కార్యక్రమము కుటుంబ సమేతంగా నిర్వహించారు. తదుపరి పులిమామిడి రాజు మాట్లాడుతూ ఆశ్రమం మహా అద్భుతమైనదని, శక్తివంతమైనదని, దైవచింతనకు ఈ ఆశ్రమం దోహదపడుతుందన్నారు. రానున్న రోజులలో మహా పుణ్యక్షేత్రంగా మారుతుందని అన్నారు. కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి దత్తగిరి అవధూత గిరి మహారాజ్, రిత్వికులు, పి.ఎం. ఆర్ యువసేన నాయకులు తాలెల్మ రాము, మనోజ్, అఖిల్, నరేష్, సోమ శంకర్ పాల్గొన్నారు.